Regd. No. H-634 ౨౦౦౬౫౦ 4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రజనత

Andhra Janatha సంపాదకుడు : కె. యస్. సుబ్రహ్మణ్యం Hyderabad.

సంపుటి 3 హైదరాబాద్, బుధవారం 7-5-1958 సంచిక 291

పంచబాణకల్ప

సువర్ణ మిశ్రితమును, నిస్సత్తువ, నరములు బలహీనత, నపుంసకత్వ, ఆల్కహాల్ వ్రణపర్, వాతరక్తము, ఆయాసము, మధుమేహము మొదలగు అన్ని జాడ్యములను వారించును. రక్తపుష్టిని, గుండెకు బలమునుయిచ్చును. మూత్ర దోషములను వారించును. ఆయుర్వేద పద్ధతులపై శాస్త్రీయముగా తయారు కాబడినది.

20 రోజులమందు 40 పొట్లములు రు. 15-0-0 వి. పి. 1-0-0

ఆయుర్వేద ఇంజక్షన్లు, ఔషధములు దొరుకును. కేటలాగు ఉచితము.

ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ-2. ఫోన్ నెం:818

By APPOINTMENT TO HIS EXCELLENCY
The Governor of Andhra

జి. పుల్లారెడ్డి
నేతి మిఠాయి వ్యాపారం
ఆబిడ్ సర్కిల్, స్టేషన్ రోడ్
హైదరాబాద్-(ఆం. ప్ర)
ఫో. ఆ : కిస్మూలు
దయచేసి ఎల్లప్పుడూ మా మిఠాయిలనే వాడండి

ప్రైవేటు కంపెనీలిచ్చే కానుకలపై పన్నుమినహాయింపు లేదు

ఇండోనీషియా ప్రభుత్వసైన్యాల పురోగమనం

బాటుసన్గ్కర్‌పై దాడికి సన్నాహాలు

జకార్తా, మే 6

ఉత్తర, పశ్చిమ దిశలనుండి బుకిట్టింగి నగరానికి చేరుకొన్నదళాలు నిలిపివేయబడినవని, ఈదళం, పశ్చిమ సుమత్రాలో తిరుగుబాటుదార్ల ఆధీనంలోఉన్న ఒక ఒకపట్టణం "బాటుసన్గ్కర్" పైదండయాత్రకు బయలు దేరినదని జకార్తారేడియో నేటిరాత్రి ప్రకటించినది.

పారిపోయిన తిరుగుబాటు దారుల నాయకులు ఈ పట్టణంలోనే తలదాచుకొన్నారని ప్రభుత్వం ఉద్దేశపడుతున్నది పడాంగ్‌కు వాయువ్యదిశగా 200 మైళ్ళ దూరంలో ఉన్న సిబోగా పట్టణానికి దాగిన తిరుగుబాటు దారులపై దాడిచేసి ముగ్గురు తిరుగుబాటుదార్లను, 80 పెట్టెల మందు సామగ్రి స్వాధీనం చేసుకొన్నట్లు జకార్తా రేడియో ప్రకటించింది. ఉత్తర సుమత్రాలోని ఇబుమాజావా పట్టణం వద్ద నున్న తిరుగుబాటు దారుల గుంపుపై ఇండోనీషియా విమాన దళం బాంబులు వేసినదనీ, తత్ఫలితంగా 120 మంది మరణించారనీ ప్రకటించబడినది

పూర్వం తిరుగుబాటుదార్ల ప్రధాన తీర స్థావరమైన పడాంగ్‌కు కొన్ని సైన్యాలు ప్రయాణింపబడినవి. తిరుగుబాటు ప్రభుత్వ సైన్యాలలో పనిచేసి తొంగిపోయిన సైనికులు ప్రభుత్వ సైన్యాలలో చేరుతున్నారని కూడా రేడియో ప్రకటనలో పేర్కొనబడింది.

ఇండోనీషియా ప్రధాన డాక్టర్ జి. అజ్జా రేడియోలో ప్రసంగిస్తూ పశ్చిమ సుమత్రాలోని రాజకీయ ఆర్థిక పరిపాలనా యంత్రాంగాన్ని ప్రభుత్వం మారుస్తున్నదనీ, కొంతకాలం పాటు శాసకీయ కార్యకలాపాలు నిలుపుచేయబడగలవనీ అన్నారు.

పశ్చిమ సుమత్రాలో విజయవంతంగా తిరుగుబాటు దార్లను అణచివేసిన తర్వాత ప్రభుత్వ సైన్యాలు ఉత్తర సెలిబిస్ దీవులలోని తిరుగుబాటుదార్లను అణచివేసే ప్రయత్నాలు చేయగలవని ప్రధాని విలేఖరులతో అన్నారు.

తిరుగుబాటుదార్లకు అమెరికా ఆయుధాలను అందచేయటంలో గల ప్రమాదాలను గురించి జకార్తాలోని అమెరికన్ రాయబారికి ఇండోనీషియా ప్రధాని హెచ్చరిక పంపాడని పి.ఐ.ఎ వార్తా సంస్థ ప్రకటించినది.

జకార్తాలో విదేశీయుల విద్రోహ చర్యలకు సహాయపడుతున్న కొన్ని డజన్ల వ్యక్తులను ప్రభుత్వం అరెస్టు చేయించింది.

నేషనలిస్టు చైనీస్ సానుభూతిపరులైన పెక్కుమంది చైనీయులు అరెస్టు చేయబడినవారిలో ఉన్నారు.

విదేశీయుల విధ్వంసక చర్యలు

అనేకమంది అరెస్టు

విధ్వంసకులను పట్టివేయడానికి బాహుళ్యంగా జరిగిన దాడులలో డజన్లకొలది అరెస్టుచేయబడినారని ఇండోనీషియన్ సైన్యంప్రతినిధి ఒకరు ఈ రోజున తెలిపాడు.

నగరమంతటా అర్ధరాత్రి సమయమున హఠాత్తుగా ఈ దాడులు జరిగాయనీ, పట్టివేయబడినవారిలో ఇండోనీషియాలో విధ్వంసక చర్యలు సాగిస్తున్నట్లు అనుమానించబడుతున్న విదేశీయులుగూడా ఉన్నారని ఆయన అన్నాడు. సంగతులను సవిస్తరంగా చెప్పడానికి ఆయన నిరాకరించాడు.

అరెస్టయినవారిలో చాలామంది చైనీస్ అనీ, జాతీయ చైనాపట్ల సానుభూతికలవారనీ సరిహద్దులు అన్నారు కొంతమంది చైనీస్ జాతీయవాదులు ఇండోనీషియాలో తిరుగుబాటుచేస్తున్న వారికి తోడ్పడుతున్నారని ఇండోనీషియన్ ప్రభుత్వం ఆరోపణ చేస్తున్నది.

సెలక్ట్ కమిటీ సవరణ తొలగింపు

కానుకల బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, మే 6

కానుకలపై పన్నులు విధించటానికి సంబంధించిన బిల్లును లోక్‌సభ నేడు ఆమోదించినది. పన్నుల రేటు నూటికి నాలుగువంతుల నుంచి నలభైవంతులవరకు ఉన్నది.

బిల్లులో సెలక్టుకమిటి సూచించిన కొన్నిసర్దుబాట్లపై కేవలం ఇతర పార్టీలనుంచేగాక తనపార్టీనుంచి సైతం తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తపరచబడటం దృష్ట్యా ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి ప్రైవేట్ కంపెనీలవారు ఇచ్చే కానుకలను పన్నుమినహాయింపు పరిధినుంచి తొలగించారు.

బిల్లులో మొదలు అరుగురుకంపెనీలకు వర్తించవలసిన వ్యక్తులతో నడుపబడే పబ్లిక్ కంపెనీలు ఇచ్చే కానుకలను పన్ను నుంచి మినహాయించాలని పేర్కొనబడినది. ఎక్కడ సెలక్ట్ కమిటి వారు తమ పరిశీలనలో పబ్లిక్ కంపెనీలు, ప్రైవేట్ కంపెనీలు అనే వ్యత్యాసం ఈ మినహాయింపు విషయంలో పనికిరాదని భావించి బిల్లును తదనుగుణ్యంగా సవరించారు. ఈ సవరణను రద్దుచేసి బిల్లులోని మొదటిట్లాగాను యథాతథంగా ఉంచాలని శ్రీ నరేంద్ర భాయిధ్వానీ (కాంగ్రెస్) ప్రవేశపెట్టిన సవరణను ఆర్థిక మంత్రి ఆమోదించారు.

బిల్లులో మినహాయింపులు చాలా ఎక్కువగా ఉన్నాయని అభివాదపక్షాలవారు తీవ్రంగా వ్యతిరేకించారు గాని ఓటింగ్‌లో అవన్నీ త్రోసివుచ్చబడి 51-12 ఓట్లతో బిల్లు ఆమోదించబడినది. ప్రతిపక్షాలతో కలిసి ఓటు చేయకపోయినప్పటికి బిల్లులో మినహాయింపులు చాలా ఎక్కువగా ఉన్నవని అంశంతో కాంగ్రెస్ సభ్యులు చాలామంది ఏకీభవించారు ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి కూడా అవిముయాన్ని అంగీకరించారు.

బిల్లులో సెలక్టుకమిటిచేసిన మార్పుల ఫలితంగా కానుకల పన్ను ద్వారా సాలీనా వచ్చే ఆదాయం రెండుకోట్ల రూపాయలకు మించక పోవచ్చునని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి అన్నారు.

మొదట్లో ఈ పన్ను ద్వారా సాలీనా 8 కోట్ల ఆదాయం లభించగలదని అనుకొన్నారు.

బిల్లు ప్రస్తుతస్వరూపాన్నిబట్టిచూస్తే ఆ రెండుకోట్లు కూడా వచ్చేటట్టు లేదని శ్రీ సుబిమన్ ఘోష్ (ఫార్వర్డు బ్లాకు) అన్నారు.

ఒక బిల్లును ఆమోదించి దాని ద్వారా సాధించదల్చుకొన్న వాటిని దొడ్డిగుమ్మంద్వారా త్రోసివేయటానికి ప్రయత్నించడం మంచిదికాదనీ, అది బిల్లును పరాభవించటమే అవుతుందని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కె.సి. శర్మ అన్నారు.

రెండుగంటలవరకు కోరమ్ లేక పోవటం వల్ల బిల్లును ఆమోదించటానికి లోక్‌సభ తన సమావేశ కాలాన్ని రెండున్నరగంటలు పొడిగించవలసి వచ్చినది.

అట్మూరు గ్రామంలోహత్య

నలుగురి అరెస్టు

జహీరాబాద్, మే 6

జహీరాబాద్ తాలూకా అట్మూరు గ్రామస్థుడైన అమీనుద్దీన్ అనే అతను హత్య నిందార్థాన పోలీసులు నలుగురిని అరెస్టుచేశారు.

అమీనుద్దీను తనగ్రామానికి తిరిగి వస్తూఉండగా ఏప్రిల్ 26 వ తేదీరాత్రి కొంతమంది అతన్ని హత్యచేశారని తెలుస్తున్నది అరెస్టయినవారు లుగురిని రిమాండ్ చేశారు.

లండన్ బ్యాంకులోని హైదరాబాద్ రాష్ట్ర సెక్యూరిటీలు

రాజ్యసభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, మే 6

నైజాంచేత లండన్‌లోని బ్యాంకులకు మార్చబడిన పూర్వపు హైదరాబాద్ రాష్ట్ర సెక్యూరిటీలను రాబట్టడానికి భారత ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నదో తెలుపవలసిన రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ బి ప్రసాదరావు ఈరోజున అడిగారు.

ఈ ప్రశ్న అడిగినప్పుడు ఆయన హైదరాబాద్ సెక్యూరిటీ కంట్రాక్టులు క్రమబద్ధీకరణ చట్టంపై ప్రసంగిస్తున్నారు.

ఆయనకుసమాధానమిస్తూ రెవెన్యూ పౌరవ్యయవ్యవహారాలమంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు ఆ విషయం దేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు, విదేశ వ్యవహారాల శాఖకు అప్పగించబడుతున్నదని, వారు తగు అధికారులతో ఈ విషయంపై ముందు చర్యలు గైకొనగలరని వెల్లడించారు. ఈవిషయంలో ఆంధ్రప్రభుత్వానికి ప్రత్యేక శ్రద్ధకలదని ఆయన అన్నారు. కాగా ఈ బిల్లుకు దీనితో ఎంతమాత్రం సంబంధం లేదనీ, ఇలాటిదే కేంద్రచట్టం ఒకటి ఉన్నందున, ఒకటి ప్రక్కనే ఒకటి రెండు చట్టాలుండటం అయోమయ స్థితి ఏర్పడుతుంది కనుక రాష్ట్రచట్టాన్ని రద్దు పరచడానికి ఉద్దేశించబడిందని గోపాలరెడ్డిగారన్నారు.

సభ బిల్లు నామోదించినది. ఈ బిల్లును లోక్‌సభ అంతకు ముందే ఆమోదించినది. రాజ్యసభ ఈ రోజున ప్రమాణస్వీకారం (సవరణ) బిల్లును కూడా ఆమోదించినది. 18 వ చట్టం ప్రకారం ప్రభుత్వోద్యోగంలో కొత్తగా ప్రవేశించే ప్రతి వ్యక్తి ప్రమాణ స్వీకారం చేయవలసి ఉండేది. ఇప్పుడది అవసరం లేదు.

బందిపోట్లు దొంగల వద్ద విదేశ ఆయుధాలు

లోక్‌సభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మే 6

మధ్య ప్రదేశ్‌లో కొందరు బందిపోటు దొంగలవద్ద ఇటీవల వశపరుచుకోబడిన ఆయుధాలలో కొన్ని విదేశాలలో నిర్మించబడిన ఆయుధాలు కూడా ఉన్నాయనే విషయం నిజమేనాఅని శ్రీ వి.సి. శుక్లా లోక్‌సభలో ప్రశ్నించారు అయనకు సమాధానమిస్తూ దేశవ్యవహారాల శాఖలోని మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్‌గారు ఆవిషయం నిజమేనని అన్నారు. అయితే ఈ విషయంపై దర్యాప్తులు జరిపిన తర్వాత ఫలితాలు తెలియజేస్తామని అన్నారు.

దక్షిణ మండల సమితి

మే 31వ తేదీన త్రివేంద్రమ్‌లో తృతీయ సమావేశం

న్యూఢిల్లీ, మే 6

దక్షిణ మండల సమితి తృతీయ సమావేశం త్రివేంద్రమ్‌లో మే 31, జూన్ 1వ తేదీలలో జరుగుతుందని నేడు ఇక్కడ ప్రకటించబడినది హోమ్ మంత్రి పండిట్ పంత్ అధ్యక్షత వహిస్తారు.

హైదరాబాద్, మే 6

విద్యుచ్ఛక్తిశాఖ, పి, డబ్ల్యు. డి వర్క్‌షాప్, వాటర్ వర్క్సు కార్మికులు ప్రారంభించిన బైఠాయింపు సత్యాగ్రహం ఇంకా సాగుతూ నేఉన్నది. నేటికి 28 వ రోజు.

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి యుద్ధం ఒక్కటే మార్గం

లీగ్ అధ్యక్షుని ప్రేలాపన

కరాచీ, మే 6

పాకిస్తాన్ ముస్లిం లీగ్ అధ్యక్షుడు అబ్దుల్ కయూమ్‌ఖాన్ నేడు ఇక్కడ ఒక బహిరంగ సభలో "కాశ్మీర్ సమస్య పరిష్కారానికి యుద్ధం ఒక్కటేమార్గం" అని అన్నాడు.

సమస్యను శాంతియుతంగా పరిష్కరించటానికిగల మార్గాలన్నిటినీ ఇండియా మూసివేసిందనీ, కాబట్టి పాకిస్తానీయులు అంతా కాశ్మీర్ కోసం యుద్ధానికి (జెహాద్) సంసిద్ధులై ఉండాలని అతడు అన్నాడు

ఐక్యరాజ్యసమితిపై గాని, లేక అమెరికా, బ్రిటన్‌లపైనగాని ఆశపెట్టుకోవటానికి వీల్లేదు. ఎందువల్లనంటే వారు కేవలం "స్వలాభాపరులు." కాబట్టి పాకిస్తానీయులు తమదో వారామే చూసుకోవాలని కయూమ్ ఖాన్ అన్నాడు.

పాకిస్తాన్‌లోని ప్రస్తుత ప్రభుత్వాన్ని కయూమ్‌ఖాన్ తీవ్రంగా విమర్శించాడు ఇటు, బైటు కాస్త గౌరవం, పలుకుబడి ఉన్న ప్రభుత్వం ఒక్కటే కాశ్మీర్ సమస్యను పరిష్కరించగలదని, ప్రస్తుత ప్రభుత్వానికి అటువంటి శక్తి లేదని అతడు అన్నాడు.

అధ్యక్షుడు మీర్జా విషయాన్ని ప్రస్తావించి రాజకీయంగా అతడు లోలేకపోయిన అవినీతి పనులకు, లంగాండ తనానికి వాడు ఒడిగట్టాడని జాతీయ అసెంబ్లీ ఎన్నికలలో కనుక అతడు పోటీ చేయదల్చుకొన్న ఏడు లో లీగ్ అతనికి వ్యతిరేకంగా అభ్యర్థిని నిలబెడుతుందని కయూమ్ ఖాన్ అన్నాడు.

నూన్ సుభాషితాలు

లాహోర్, మే 6

యుద్ధవిరమణశేషిని అనతలపైనఉన్న కాశ్మీర్ ప్రజలు, ఇవతలపైనవున్న కొండజాతివారుకూడా కాశ్మీర్ వివాదాన్ని పరిష్కరించడానికి ఖచితమైంది భారతదేశాన్ని ప్రేరేపించ గల్గుతుందా అనే విషయంపై ఆశ్చర్యాన్ని కోరుతున్నారని పాకిస్తాన్ ప్రధాని శ్రీ ఫిరోజ్‌ఖాన్ నూన్ నేడు ప్రకటించారు.

ఆక్రమిత కాశ్మీర్ రాజధాని ముజఫర్‌నగర్, పశ్చిమ పాకిస్తాన్‌లోని మరికొన్ని కొండప్రాంతాలలో పర్యటన దేసి వచ్చినతర్వాత ఒక ప్రకటనచేస్తూ నూన్ పైవిధంగా అన్నాడు.

షేక్ అబ్దుల్లా అరెస్టును గురించి మాట్లాడుతూ శ్రీ నూన్ "ఆయనను అరెస్టుచేయడం ప్రపంచ మానవులందరికీ ఐక్యరాజ్యసమితి ప్రసాదించిన మానవహక్కులకు, ఐక్యరాజ్యసమితి కమిషన్ 1948 జనవరి 17 వ తేదీన చేసిన తీర్మానానికి భంగకరంగా ఉన్నదని" అన్నారు.

తన ముజఫరాబాద్ పర్యటనగురించి ప్రస్తావించి కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరపటంలోఅంతులేని ఆలస్యం జరుగుతున్నందుకు ఆప్రాంత ప్రజలలో తీవ్రమైన నిస్పృహాస్థానం ప్రబలిందని, ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడినదని, ఈవిషయంలో పరిపాలకులు త్వరగా ఏదోఒకటి చేయకపోతే ప్రమాదమని ఆయన అన్నారు.

న్యూఢిల్లీ, మే 6

వార్షిక అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవాలను ఢిల్లీలో మాత్రమే గాక ఇతర ప్రదేశాలలో గూడా జరపాలనీ, ఇందువల్ల దేశంలోని వివిధప్రాంతాల ప్రజలు ఉత్సవాలు చూసే అవకాశం లభిస్తుందనీ శ్రీ ఎన్. జి. రంగా చేసిన సూచనను పరిశీలిస్తానని విద్యాశాఖ మంత్రి డాక్టర్ శ్రీమాలి ఈరోజున లోక్‌సభలో వాగ్దానం చేశారు.

బెల్గామ్ భవితవ్యం

ఈనెలాంతంలో బొంబాయి, మైసూరు ముఖ్యమంత్రుల చర్చలు

బెంగుళూరు, మే 6

సరిహద్దు సమస్యలకు సంబంధించిన విషయాలపై తిరిగి చర్చలు కొనసాగించటానికిగాను బొంబాయి, మైసూరు ముఖ్యమంత్రులు ఈనెల మూడవ వారంలోగానివాల్గవవారంలోగాని సమావేశం కావచ్చునని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పఅన్నారు

బొంబాయి, మైసూరు ముఖ్యమంత్రులు గతనెలలో కలుసుకొన్నప్పుడు బెల్గామ్ పట్టణం, కదితర సరిహద్దు ప్రాంతాల భవిత వ్యాన్ని గూర్చి ప్రాథమికంగా మాత్రమే చర్చలు జరిపారు

కేరళ రాష్ట్రంలోని కాసర్‌గూడా తాలూకా విషయం పై దక్షిణ మండల సమితి రానున్న సమావేశంలో చర్చలు జరగవచ్చునని శ్రీ నిజలింగప్ప అన్నారు. ఇటీవల ఢిల్లీలో కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్‌ను కలుసుకొన్నప్పుడు శ్రీ నిజలింగప్ప ఆయనతో ఆ విషయంపై లాంఛనంగా చర్చలు జరిపినారట.

అజ్ఞాత వాసంనుంచి మాలటోవ్‌కుపిలుపు

న్యూయార్కు, మే 6

మంగోలియాలో అజ్ఞాతవాసంచేస్తున్నమాజీప్రధాన విదేశాంగమంత్రి శ్రీ మాలటోవ్ మాస్కోకు తిరిగి పిలిపించబడినాడని "న్యూస్ వీక్" పత్రిక ప్రకటించినది.

శ్రీలియాన్ వాల్కోవ్ వ్రాసిన వ్యాసంలో ఈ విషయం పేర్కొనబడినది.

క్రెమ్లిన్ అధికారస్థానంలో నిలదొక్కటానికి మాలటోవ్‌ను స్టాలిన్ పాలనా మతిపరులుపిలిపించారో లేక, క్రుశ్చేవ్ పిలిపించారో తెలియక పశ్చిమ రాజ్యాల విదేశాంగశాఖలవారు తికమక పడుతున్నారనీ, శ్రీ వాల్కోవ్ వ్రాశారు, మాలటోవ్ పూర్వ అనుచరులూ, కమ్యూనిస్టుపార్టీ ప్రెసిడియెట్ సభ్యులూ అయిన శ్రీ మైకేల్ సుస్లావ్, శ్రీ పీటర్ పోస్పెలావ్‌లు క్రుశ్చేవ్ స్థానాన్ని బలహీనం చేశారనికూడా వ్యాసంలో పేర్కొనబడింది.

అర్కిటిక్ ప్రాంత పర్యవేక్షణ విషయంలో అమెరికా తీర్మానాన్ని రష్యా వీటో చేయటానికీ, శిఖరాగ్ర చర్చల విషయంలో రష్యా వైఖరిని వేయటానికీ స్టాలిన్ పాలనాతిపరులు ప్రభావంఉన్నట్లు కనిపిస్తున్నదనిన్యూస్ వీక్ పత్రిక వ్రాసింది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, మే 6	
ఆరంభ ధర	32. 42
ముగింపు ధర	32. 32

విశ్వకవి రవీంద్రుని రచనలు

అన్నిభాషలలోనూ ప్రచురించడానికి సాహిత్య అకాడమీ ప్రయత్నిస్తున్నట్టు లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 6

విశ్వకవి రవీంద్రుని 100వ జన్మదినోత్సవ సందర్భంగా ఆయన రచనలలో కొన్నిటిని సంకలనంచేసి ఒక సంపుటం వెలువరించడానికి సాహిత్య అకాడమీ ఐక్యరాజ్యసమితి విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంఘంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నదని లోక్‌సభలో శాస్త్ర పరిశోధనా శాఖ, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ ఈ రోజున వెల్లడించారు.

శ్రీ డి.సి. శర్మగారికి వ్రాతపూర్వకంగా ఇచ్చిన ఒక సమాధానంలో మంత్రిగారు విశ్వ విజ్ఞాన జన్మదినోత్సవం సందర్భంగా సాహిత్య అకాడమీ మరికొన్ని గ్రంథాలను కూడా ప్రచురించ దలపెట్టినదని తెలిపారు. టాగూరు రచనలన్నిటినీ ఎనిమిది సంపుటాలలో ప్రచురించడానికి అకాడమీ వాటి సంకలనం ప్రారంభించినదని ఆయన తెలిపారు. ఆ గ్రంథాలు రెండు విధాలుగా ఉండగలవు. ఒకటి దేవనాగరలిపిలో బెంగాలీ మూలరచనల పాఠం. వీటిలో బెంగాలీకాలకు సరియైన తర్జుమాలు ఇవ్వబడుతాయి. రెండవది అ ప్రధాన భాషలలో అ రచనల తర్జు

(మిగతా 4 వ పేజీలో)

భార్య ముక్కు కోసిన భర్త

జహీరాబాద్, మే 6

భార్య శీలమును శంకించి, కోపావేశంలో ఆమె ముక్కు కోసివేసిన భర్త ఇప్పుడు బంధిఖానాలో ఉన్నాడు.

జహీరాబాదు తాలూకా పరవల్లిగ్రామంలో ఒకడు తన భార్య దుర్నడత విషయమై వారూ వీరు చెప్పుకుని మాటలు విని ఇంటికివచ్చి భార్యతో కలహిస్తూ ఉండేవాడట. ఆమెకు బుద్ధి చెప్పాలని గత వారం అతడు నిశ్చయించుకొన్నాడు. ఆపెను అనాకారిగా చేయాలని సంకల్పించి, ఆమె నిద్రపోతుండగా ముక్కు కోసి వేశాడు

సమాచారం తెలియగానే పోలీసులు అక్కడికివెళ్ళి భర్తను అరెస్టు చేసి, భార్యను చికిత్సకుగాను దవాఖానాకు పంపారు.

అమెరికాలో బ్యాంకింగ్ పద్ధతులు

తెలుసుకొనటానికిఇండియా నుంచి అధికారులను పంపే యోచన

న్యూఢిల్లీ, మే 6

అమెరికాలోని బ్యాంకింగ్ పద్ధతులు, చిన్నతరహా పరిశ్రమలకు పెట్టుబడుల విషయంలో జపాన్‌లో అవలంబించబడే పద్ధతులను తెలుసుకొనటానికిగాను ఇండియా రిజర్వుబ్యాంకు, స్టేట్ బ్యాంకు, దేశంలోని తదితర పెద్ద బ్యాంకులనుంచి సీనియర్ అధికారులు కొందరిని అక్కడికి పంపే విషయంపై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని పై నాన్న శాఖ ఉపమంత్రి శ్రీ బాలిరామ్ భగత్ నేడు లోక్‌సభలో ప్రకటించారు. ఐతే వారిని ఎప్పుడు పంపించేది ఇప్పట్లో తెలియదు.

నాటో సమావేశంలో రహస్య చర్చ

కోపెన్‌హాగన్, మే 6

ఉత్తర అట్లాంటిక్ కూటమి రాజ్యాలకు చెందిన 15 మంది విదేశాంగ మంత్రులు శిఖరాగ్ర సమావేశం విషయమై చర్చలు జరపటానికి నేడు రహస్య సమావేశం జరిపారు.

నాటో విదేశాంగ మంత్రుల సమావేశం నిన్న ప్రారంభమైనది.

సమావేశంలో బ్రిటిష్ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ సెల్విన్ లాయిడ్ కూడా పాల్గొన్నారు. నిన్న జరిగిన సమావేశంలో పాల్గొన్న తరువాత అనారోగ్యంవల్ల నేటి ఉదయం వరకు విశ్రాంతి తీసుకొన్నారు శ్రీ లాయిడ్ తన కార్యక్రమాలను యథాప్రకారం కొనసాగించగలడని బ్రిటిష్ రాయబార కార్యాలయోద్యోగి ఒకరు అన్నారు

సమావేశం నేటి ఉదయం రెండు గంటలసేపు జరిగింది అ తరువాత విదేశాంగ మంత్రులందరూ రాజు ఫెడరిక్ ఆహ్వానించిన విందుకు హాజరైనారు.

శిఖరాగ్ర సమావేశం అనంతరాలు ప్రాంక్-పశ్చిమ రాజ్యాల సంబంధాలు, తదితర సమస్యలను గురించి నేటి మధ్యాహ్నం చర్చలు కొనసాగగలవని తెలుస్తున్నది. రేపు జరిగే సమావేశంలో మధ్యప్రదేశాలు జరగగలవనీ, సమావేశం చర్చల సమీక్ష జరగగలదని తెలుస్తున్నది.

ప్రపంచ పరిస్థితులపై చర్చలలో మొదటి అంకం సమాప్తమైనదని నేటి ఉదయం సమావేశానంతరం, నాటో సెక్రటరీ జనరల్ శ్రీపాల్ హెన్రిస్పాక్ అన్నారు.

ఎక్కడాలోని రెండవ అంశమైన అంతర్జాతీయ పరిస్థితిపై చర్చలు జరిగినవని నాటో ప్రతినిధి ఒకరు విలేఖరులతో అన్నారు. శిఖరాగ్ర సమావేశ సన్నాహాలు అతిమెలకువతో జరగాలని సమావేశంలో సభ్యులు

(మిగతా 4వ పేజీలో)

వ్యతిరేకంగా సాక్ష్యం ఇచ్చారన్న కక్షపై హత్యా దురంతం

లక్ష్మీపురం గ్రామంలో సంఘటన

హైదరాబాద్, మే 6

ఒక దొమ్మి కేసుకు సంబంధించి కుప్పం మెజిస్ట్రేట్ కోర్టులో వాసుమంతప్ప అనే వ్యక్తి తమకు వ్యతిరేకంగా సాక్ష్యం ఇచ్చాడన్న కక్షపై చిత్తూరు జిల్లాలోని లక్ష్మీపురం అనే గ్రామంలో మే 2వ తేదిన ఇద్దరు వ్యక్తులు (సుబ్బయ్య, యెమకొండలు) పైన పేర్కొన్న హనుమంతప్ప తాలూకు ఒక బంధువుల ఇళ్లలో చొరబడి ముగ్గురు పిల్లలను హత్యచేసి ఒక స్త్రీని తీవ్రంగా గాయపరిచినట్టు నేడు ఇక్కడికి చేరిన అధికార సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

దీనికి ముందు పై ఇద్దరు వ్యక్తులు హనుమంతప్ప, మరిద్దరు సాక్షులను కుప్పం మెజిస్ట్రేట్ కోర్టుముందు-వారు సాక్ష్యం ఇచ్చి బైటకు వచ్చినవెంటనే-తమ సహచరులు మరికొందర్ని వెంటపెట్టుకొని వారిపై దాడిజరిపి కత్తులతో పొడిచారు.

తర్వాత వారు (సుబ్బయ్య, బిదికొండలు) లక్ష్మీపురం గ్రామానికి పరుగెత్తుకొని వెళ్ళి పిల్లలు ముగ్గుర్ని చంపివేశారు. కత్తులతో పొడవబడిన వారి పరిస్థితి అట్టే అంత ప్రమాదకరం లేనట్టే తెలుస్తున్నది.

పై ఉదంతానికి సంబంధించి ఎ. ఎస్. ఎస్. విలేఖరి ఇంకా ఇలా తెలుపుతున్నాడు:

"హనుమంతప్ప, గోవిందు, వెంకటప్ప (మిగలిన ఇద్దరు సాక్షుల పేర్లు) గార్లపై జరిగిన దాడి ఇందుమూలంగా కోర్టురూములోనే జరిగింది. నాటి విచారణ పూర్తిచేసి మెజిస్ట్రేట్ తన గదిలోకి వెళ్ళివెళ్ళలంతోటే, సుబ్బయ్య, యెమకొండలు, మరికొందరు వ్యక్తులుతులసి పైనపేర్కొన్న ముగ్గురు సాక్షులపై కోర్టుహాలులోనే కలియబడి, వారిని కత్తులతో పొడిచి హింసించారు.

శిఖరాగ్ర సమావేశ సన్నాహాలు

నాటో సమావేశంలో రహస్య చర్చ

కోపెన్‌హాగన్, మే 6

ఉత్తర అట్లాంటిక్ కూటమి రాజ్యాలకు చెందిన 15 మంది విదేశాంగ మంత్రులు శిఖరాగ్ర సమావేశం విషయమై చర్చలు జరపటానికి నేడు రహస్య సమావేశం జరిపారు.

నాటో విదేశాంగ మంత్రుల సమావేశం నిన్న ప్రారంభమైనది.

సమావేశంలో బ్రిటిష్ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ సెల్విన్ లాయిడ్ కూడా పాల్గొన్నారు. నిన్న జరిగిన సమావేశంలో పాల్గొన్న తరువాత అనారోగ్యంవల్ల నేటి ఉదయం వరకు విశ్రాంతి తీసుకొన్నారు శ్రీ లాయిడ్ తన కార్యక్రమాలను యథాప్రకారం కొనసాగించగలడని బ్రిటిష్ రాయబార కార్యాలయోద్యోగి ఒకరు అన్నారు

సమావేశం నేటి ఉదయం రెండు గంటలసేపు జరిగింది అ తరువాత విదేశాంగ మంత్రులందరూ రాజు ఫెడరిక్ ఆహ్వానించిన విందుకు హాజరైనారు.

శిఖరాగ్ర సమావేశం అనంతరాలు ప్రాంక్-పశ్చిమ రాజ్యాల సంబంధాలు,

"ఎల్లోరా" బ్రాండ్ సిగరెట్ల ఉత్పత్తిదారులు
ది హిందూ టొబాకో అండ్ సిగరెట్ కం. లి.,
వారు శ్రేష్టమైన వర్జీనియా పొగాకుతో తయారు చేయబడిన తమ
"స్టేట్స్‌మన్"
సిగరెట్‌ను మార్కెట్‌లో ప్రవేశపెట్టారు. నేడే చవిచూడండి!
ప్యాకెట్ ఖరీదు 10 నయాపైసలు లేక 5 అణాలు

విళంబినామ సంవత్సరం

బుధవారము, మే 7, 1958
వైశాఖ బహుళ చవితి
చవితి మ॥ 11-21
మూల మ॥ 3-42
వర్జ్యం మ॥ 2-8 మొ॥ 3-42

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు

సంపాదకవర్గం	4808
మేనేజ్‌మెంట్	4950

బుధవారం, మే 7, 1958

నెహ్రూ నిర్ణయం-2

కేరళ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు చెప్పినట్లు, శ్రీ నెహ్రూకు మనస్తాపం కలుగిస్తున్న విషయాలనుగురించి కాంగ్రెస్ వాదులు దీర్ఘంగా ఆలోచించుకొని, ఆత్మ పరిశోధన చేసుకోవలసిన సమయం ఇప్పుడు వచ్చింది. ఒకవిధంగా చూస్తే దేశక్షేమాన్ని కోరేవారందరికీ ఇది పరీక్షా సమయం. ప్రత్యేకించి కాంగ్రెస్ సంస్థ అగ్నిపరీక్షను ఎదుర్కొంటున్నది. స్వాతంత్ర్య సమరంలో ఆర్జించిన కీర్తినిధులన్నీ ఇప్పుడు దాదాపు పూర్తిగా కరిగిపోయినవి. కాంగ్రెస్ తరపున పూచికపుల్లను నిలబెట్టినా అది గెలుస్తుందన్న రోజులు పోయినవి. కాంగ్రెస్ పేరు చెప్పినంత మాత్రాన ఓట్లు పుచ్చుకోలేరు రాలగలవన్న ధీమా ఇప్పుడు లేదు. కాంగ్రెస్ సంస్థ ప్రస్తుత శక్తిసామర్థ్యాలు, దాని ప్రస్తుత కార్యకలాపాలపైనే దాని జయాపజయాలు ఆధారపడి ఉంటాయన్న విషయం ఇప్పుడు సుస్పష్టమైనది. అయినప్పటికీ కాంగ్రెస్ వాదులు ఈ విషయాన్ని గుర్తిస్తున్నట్లు కనిపించదు. చూరుకు నిప్పంటుకొన్నా నిర్లక్ష్యంగా ఉన్నమనిషికి నిజంగా "షాక్ ట్రీట్‌మెంట్" జరగవలసిందే.

మరోకవంక చూస్తే, అంతర్జాతీయ రంగంలో పరిస్థితులు నానాటికీ ఆందోళనకరంగా పరిణమిస్తున్నవి. ఒకవైపున శాంతి నినాదాలు చేసుటం, మరోకవైపున అయుధాలకు పదునుపట్టడం జరుగుతున్నది. ఏ క్షణంలో ఏ అనాంతరం సంభవిస్తుందో చెప్పలేని పరిస్థితి ఏర్పడినది. వీటికి దూరంగా ఉండాలనుకొంటే, మనకు పాకిస్తాన్ రూపేణ ఒకటి ప్రాప్తించినది. మన సరిహద్దులో సదా యుద్ధఘోష వినిపించటం ఎంత చికాకు?

ఈ ప్రతికూల పరిస్థితులన్నిటినీ తట్టుకొని, శరవేగంగా ఆర్థికాభివృద్ధిని సాధించటానికి ఎంతటి మహత్తర కృషి జరగాలో గుర్తించిన వారెవ్వరూ శ్రీ నెహ్రూ వేలెత్తి చూపిన పరిస్థితులకు ఆస్కారం మిచ్చేవిధంగా ప్రవర్తించరన్నది నిర్వివాదాంశం. కాంగ్రెస్ పూర్వ చరిత్ర దృష్ట్యానేమి, ప్రస్తుతం వివిధ పార్టీల స్థితిగతుల దృష్ట్యానేమి, దేశాన్ని ఆర్థికాభ్యుదయ లక్ష్యంవైపు పురోగమింపచేయవలసిన బాధ్యత కాంగ్రెస్ సంస్థపై ఉన్నది. కాంగ్రెస్ వాదులు ఈ బాధ్యతను విస్మరించి, ఉన్నత లక్ష్య సాధనకు ప్రతిబంధకం కాగల పెడమార్గాలను పడుతున్నందుకు శ్రీ నెహ్రూ మనస్సు క్షోభించినదంటే ఆశ్చర్యం లేదు. కాంగ్రెస్ ఎన్నికలలో గెలుస్తుందా, ఓడిపోతుందా అన్నది పెద్ద సమస్య కాదు. కాంగ్రెస్ ఎన్నికలకోసం పుట్టలేదు. ఎన్నికలలో గెలవాలన్న దృష్టితోనే అది ఇన్నాళ్లూ కృషి చేయలేదు. మహోన్నతమైన ఆదర్శాల కోసం, మహత్తరమైన లక్ష్యాలకోసం ధర్మసమ్మతమైన మార్గాలద్వారా స్వార్థరహితంగా కాంగ్రెస్ వాదులు కృషి చేశారు కనుకనే పూర్వం కాంగ్రెస్ అశేష ప్రజాదరణను చూరగొన్నది. దేశంలో నైతిక స్థాయిని మహోన్నత శిఖరాలకు తీసుకువెళ్ళి తన పవిత్రతను నిలబెట్టుకొన్నది. కనుకనే కాంగ్రెస్‌ను ప్రజలు ఆరాధించారు. అందుచేతనే కాంగ్రెస్ శక్తిసంపన్నమైనది. కాంగ్రెస్ అంటే వ్యక్తుల సముదాయం కాబట్టి, కాంగ్రెస్ వాదుల వ్యక్తిగత నడవడిపైనే సంస్థ పలుకుబడి ఆధారపడి ఉంటుంది. పూర్వం గాంధీజీ నాయకత్వం క్రింద కాంగ్రెస్ వాదులు ఆదర్శప్రాయంగా నిస్వార్థ ప్రజాసేవ చేశారు. ఇప్పుడుకూడా కాంగ్రెస్ వాదులు సేవాభావాన్ని అలవరచుకొని, పదవీ వ్యామోహానికి, పదవుల కీచులాటలకు స్వస్తిచెప్పి, ఋజువర్తనులై ప్రజాశ్రేయస్సుకోసం ఇతోధికంగా కృషి చేయవలసి ఉన్నది. ప్రతి కాంగ్రెస్ వాది త్రికరణ శుద్ధిగా ప్రజాసేవ చేయటానికి పూనుకొంటేనే గాని ప్రధాని నెహ్రూకు మనశ్శాంతి లభించదు, దేశానికి అభ్యుదయం ఉండదు.

ప్రధాని నెహ్రూకు ఐసెన్‌హోవర్ సలహా? పదవీ విరమణచ్చ వదులుకోవాలని

వాషింగ్‌టన్, మే 6

ప్రధాని పదవిని విరమించరాదని శ్రీ నెహ్రూకు ఐసెన్‌హోవర్ లేఖ వ్రాశారా అనే ప్రశ్నకు సమాధానమివ్వటానికి వైట్‌హౌస్ ప్రతినిధులు ఈరోజున నిరాకరించారు.

అధ్యక్షుని అసోసియేట్ ప్రెస్ కార్యదర్శి విలేఖరులతో మాట్లాడుతూ అధ్యక్షుడు ఇతర దేశాల ప్రభుత్వాధినేతలతో జరిపిన వ్యక్తిగత ఉత్తర ప్రత్యుత్తరాలను గురించి ప్రకటనలు చేసే ఆచారం లేదని అన్నారు.

ఆ కారణం చేతనే ఐసెన్‌హోవర్ నెహ్రూకు లేఖ వ్రాశారా లేదా అనే విషయాన్ని కూడా చెప్పజాలనని ఆమె అన్నది.

(శ్రీ నెహ్రూకు ఐసెన్ హోవర్ అలాటి లేఖ వ్రాసియుండవచ్చు నని ఢిల్లీ పత్రిక ఒకటి వ్రాసినది.)

ముస్లింలీగ్ నుంచి ఖుహ్రూ తొలగింపు

కరాచీ, మే 6

ఇటీవలనే పాకిస్తాన్ కేంద్ర మంత్రివర్గంలో సభ్యుడుగా చేరిన శ్రీ ఎం ఎ ఖుహ్రూను పాకిస్తాన్ ముస్లింలీగ్ వర్కింగ్ కమిటీ ఈ రోజున పార్టీలో నుంచి తొలగించి వేసినది.

ఖాన్ అబ్దుల్ ఖయ్యూం ఖాన్ అధ్యక్షతన సమావేశమైన వర్కింగ్ కమిటీ శ్రీ ఖుహ్రూ మంత్రివర్గంలో చేరి ముస్లింలీగ్‌ను పరిత్యజించటం ద్రోహకరమైన చర్యఅని అంటూ ఒక తీర్మానం చేసినది.

సింధ్ ప్రాంతీయ ముస్లింలీగ్ కమిటీని రద్దు చేసి వర్కింగ్ కమిటీ ఒక అడ్‌హాక్ కమిటీని నియమించినది.

ముస్లింలీగ్‌లో నుంచి ఖుహ్రూ తొలగించబడడం ఇది రెండవసారి. మొదటిసారి ఆయన 1959 లో సింధీలో పోటీ ముస్లింలీగ్ ఏర్పాటు చేసినందున తొలగించబడినారు.

గత మాసం ఆయన మళ్ళీ మరొక పోటీ లీగ్‌ను ఏర్పరచారాడు. ఈ పోటీలీగ్ పశ్చిమ పాకిస్తాన్ నిళాఫతకు కృషి చేస్తుందట!

వెల్దుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుని హత్య

పట్టపగలు జరిగిన దారుణ సంఘటన

వెల్దుర్తి, మే 5.

వెల్దుర్తి గ్రామం సమీపంగా ఈ నెల 1 వ తేదీన మిట్ట మధ్యాహ్నం వేళ ఒక దారుణమైన హత్య జరిగింది.

హత్య చేయబడినవారు వెల్దుర్తి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ వెల్దుర్తి రాజేశ్వరరావుగారు

మొన్న ఒకటవ తేదీన శ్రీ రాజేశ్వరరావుగారు ఆరేగూడెం అనే గ్రామంలో ఒక పెళ్ళికి వెళ్ళివస్తూ ఉండగా దారిలో నలుగురు గూండాలు హఠాత్తుగా ఆయనపై డాడిచేసి, కత్తులు, గొడ్డళ్లతో ఆయనను దారుణంగా హత్య చేశారు. శ్రీ రాజేశ్వరరావుగారి వెంట ఉన్న ఆయన సోదరుడు శ్రీ విఠల్ రావుగారికి కూడా ఈ సందర్భంలో తీవ్రగాయాలు తగిలినవి. ప్రస్తుతం శ్రీ విఠల్ రావుగారు ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

పోలీసులు కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు ప్రారంభించారు.

శ్రీ రాజేశ్వరరావుగారిని హత్య చేసిన నలుగురిలో ఒకడు అరెస్టు చేయబడినట్టు కూడా తెలుస్తున్నది.

చిన్నరకం పరిశ్రమల సహాయక సంస్థ

మార్చి నెల కార్యకలాపాలు

మద్రాసు, మే 5

మద్రాసు నగరంలోని చిన్న పరిశ్రమల సహాయక సంస్థ చిన్నరకం పరిశ్రమల వినియోగం నిమిత్తం 1958 మార్చి నెలలో 12 పథకాలను, 8 నమూనాలను, డ్రాయింగును తయారుచేసింది.

హైదరాబాదు, త్రివేండ్రంలోని ఈ సంస్థ శాఖల యొక్క సాంకేతికఉద్యోగులు మద్రాసు, కేరళ, ఆంధ్రప్రదేశ్ లనుంచి 800 చిన్నరకం పరిశ్రమలను దర్శించి ఆధునిక యంత్ర పరికరాల వినియోగాన్ని గురించి ప్రదర్శనా పూర్వక సలహాలను యిచ్చారు.

ఈ సంస్థకు చెందిన వడ్రంగం, పోతవని, గాజు, తోలుపనుల సంచార శకటాలు 51 కేంద్రాలను దర్శించి 227 ప్రదర్శన లిచ్చారు. 595 నిపుణ కార్మికులకు ప్రత్యక్ష శిక్షణ యివ్వబడింది.

వ్యాపార నిర్వహణలో శిక్షణ కోర్సులు, బ్లాకుస్థాయి ఉద్యోగులకు శిక్షణ తరగతులు మద్రాసులోని జాతీయ సంస్థలోను, ప్లానులు పరిశీలనలో శిక్షణ తరగతులు హైదరాబాదులో నిర్వహించబడ్డాయి

గిండీలోని పరిశ్రమలవాడలో కొత్త పరిశ్రమలు నెలకొల్పినవారికోసం ఫ్యాక్టరీ కార్మికులకు పనివేళల తర్వాత శిక్షణ తరగతులు నిర్వహించబడుతున్నాయి. అక్కడ పనిచేస్తున్న 101 నుంది కార్మికులు శిక్షణ పొందుతున్నారు.

ఈ సంస్థయొక్క ఆర్థిక విచారణ సంఘం కర్మేమేకులు, తీగమేకులు, గృహాలలో వుపయోగించే పాత్రలు మొదలైనవస్తువుల పారిశ్రామిక ప్రయోజనాలకు సంబంధించిన నివేదికలను పూర్తిచేసింది.

ఎట్టుమనూరులోని చిన్నయంత్రాల ఉత్పత్తి కేంద్రంలోను, మద్రాసులోని విద్యుచ్ఛక్తి మోటార్ల ఉత్పత్తి కేంద్రంలోనూ 98 మందికి యిప్పుడు శిక్షణ యివ్వబడుతున్నది. త్రిచూరులోని పాదరక్షణ ఉత్పత్తి కేంద్రంలో ముగ్గురు శిక్షణ పొందుతున్నారు.

గొప్ప భవిష్యత్తు కల ఆల్కహాల్ పరిశ్రమ

ఉత్పత్తి దారుల సభలో కేంద్ర పరిశ్రమల మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 5

కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయి షా నేడిక్కడ ఆల్కహాల్ ఉత్పత్తిదారుల సభలో ప్రసంగిస్తూ అందరూ సహకరిస్తే "భారతదేశంలో ఆల్కహాల్ పరిశ్రమకు గొప్ప భవిష్యత్తు ఉన్నదని, త్వరలోనే పవర్ ఆల్కహాల్, పారిశ్రామిక ఆల్కహాల్ ఉత్పత్తి చేసే అగ్ర రాజ్యాలలో భారతదేశంకూడా ఒకటి కాగలదని అన్నారు.

అఖిలభారత ఆల్కహాల్ ఉత్పత్తిదారుల 14 వ వార్షిక సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తున్న శ్రీ షా ఆల్కహాల్, ఫర్మెంటేషన్ పరిశ్రమలకు అభివృద్ధిసమితులు నియమింపబడుతున్నట్టు ప్రకటించారు.

దేశంలో పవర్ ఆల్కహాల్ వినియోగాన్ని పెంచడానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని కూడా ఆయన వివరించారు.

ప్రావిడెంటు ఫండ్ సవరణ బిల్లుపై లోక్‌సభ చర్చ

కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ ఆబిదలీ సమాధానం

న్యూఢిల్లీ, మే 5

ప్రావిడెంటుఫండ్ చట్టాన్ని ప్రభుత్వ యాజమాన్యం క్రింద, లేక స్థానికాధికార వర్గాల క్రింద ఉన్న అన్ని సంస్థలకూ వర్తించే సవరణ బిల్లును లోక్‌సభ నేడు ఆమోదించింది.

చర్చలో పాల్గొన్న వారందరు బిల్లును సముఖంగా ఉన్నారు. దేశంలోని పారిశ్రామిక కార్మికులందరికీ ప్రావిడెంటుఫండ్ పద్ధతినివర్తింపజేయాలని వారు కోరారు. ఇలా వర్తింపజేసినట్లయితే దేశంలోని దాదాపు ఒక కోటి మందికార్మికులకు సాంఘికభద్రత యేర్పడడం మాత్రమేగాక ద్వితీయ పంచవర్ష ప్రణాళికను అమలు చేయడానికి, ఇక ముందు ప్రణాళికలను అమలు చేయడానికి ప్రభుత్వానికి దేశంలోనే ద్రవ్యం చేకూరుతుందని వారు అన్నారు.

ప్రావిడెంటు ఫండు ద్రవ్యాన్ని యజమానులు దిగమింగకుండా ప్రభుత్వం చూడాలనీ, ఇలా దిగమింగిన సందర్భాలు అనేకం ఉన్నాయనీ శ్రీ ఎన్.సి. బరూచా (స్వ-బొంబాయి) శ్రీ రామ్‌సింగ్ భాయ్ వర్మగారలు (కాం. మధ్య ప్రదేశ్) కోరారు వని వారు చెల్లించిన ద్రవ్యాన్ని, యజమానులు ఇచ్చిన ద్రవ్యాన్ని ప్రభుత్వం వద్ద డిపాజిటు చేయాలనీ, పారిశ్రామిక సంస్థల పెట్టుబడి ధనంగా దాన్ని ఉపయోగించ నివ్వకూడదనీ శ్రీ వర్మ అన్నారు.

ప్రావిడెంటు ఫండు ద్రవ్యంలో కొంత భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసే ఋణాలలో పెట్టుబడి పెట్టాలని పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఏ. సి. గుహా సూచించారు. వ్యవసాయ కూలీలకు గూడా ఇట్టిపథకాన్ని అమలుచేసే అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని బీహార్ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్ ఎన్. దాస్ కోరాడు.

శ్రీ ఆబిదలీ సమాధానం

కార్మికశాఖ డెప్యూటీమంత్రి శ్రీ ఆబిదలీ చర్చకు సమాధానమిస్తూ కొంతమంది సభ్యులు కోరినట్లు సమగ్రమైనబిల్లును ప్రతిపాదించే ఉద్దేశ్యంప్రభుత్వానికిలేదనీ, అవసరాన్నిబట్టి బిల్లును ప్రభుత్వం సవరిస్తుందనీ అన్నారు.

ప్రావిడెంటుఫండు ద్రవ్యంనుంచి పనివారు అప్పులు ఉదారంగా ఇవ్వాలని కొంతమందిసభ్యులు చేసిన సూచన విషయమై ప్రస్తావిస్తూ, ఇలా అప్పులు ఇచ్చినట్లయితే ప్రావిడెంటుఫండు పథకం ఉద్దేశ్యమే నమ్మవుకుందని శ్రీ ఆబిదలీ అన్నారు. రిటైరైనప్పుడులేదా అకాల మరణం వాతపడినప్పుడుపనివారికీ, వారి ఆశ్రితులకూ ఉపయోగ పడడానికి ప్రావిడెంటు ఫండు ఏర్పరచబడింది ఇదారంగా అప్పులుఇచ్చినట్లయితే రిటైరైనప్పుడు వారికిగాని, వారు అకాల మరణం వాత పడినప్పుడు వారి ఆశ్రితులకుగాని ఎక్కువ ద్రవ్యం మిగలదు అని శ్రీ ఆబిదలీ అన్నారు.

ప్రావిడెంటు ఫండు మూలకంగా వసూలైన ద్రవ్యంతో పోల్చిచూస్తే కొంత మంది యజమానులు నుండి వసూలు కాని మొత్తం బహుస్వల్పమని శ్రీ ఆబిదలీ అన్నారు. కష్టదశలో ఉన్నప్పుడు మాత్రమే యజమానులు తాముచెల్లించాల్సిన ద్రవ్యాన్ని చెల్లించడంలేదు ఇట్టి సందర్భాలలో ఆమొత్తం వాయిదాలపై వసూలు చేయబడుతున్నది. వర్కర్లకు, వారి ఆశ్రితులకు ప్రావిడెంటు ఫండు ద్రవ్యం నిరాటంకంగా చెల్లించబడు తున్నది అని శ్రీ ఆబిదలీ అన్నారు.

రాష్ట్రంలో ముస్లింలీగ్

ఎమ్. ఎ. ఖాన్ ఖండన

హైద్రాబాద్, మే 5

ఆంధ్రప్రదేశ్‌లో ముస్లింలీగును స్థాపించే సంకల్పాన్ని జాతీయముస్లిం మజ్లిస్ అధ్యక్షుడు డాక్టర్ ఎం. ఎ. ఖాన్ గారు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ ప్రయత్నం పాత వేటగాడి కొత్త వలే అని ఆయన చెప్పుతూ, ఇట్టి వలలో ముస్లిములు తగుల్కొనగూడదని హెచ్చరిస్తున్నారు. దేశ పునర్నిర్మాణ కృషిలో ముస్లిములు ఇతరులతో కలిసి పనిచేయటం అత్యవసరమైన ఈ సమయాన అభివృద్ధినిరోధకులైన కొన్ని వర్గాలవారు ముస్లిములను పెడదోవలో పెట్టడానికి ప్రయత్నిస్తూ ఉండడం గర్హ్యనీయమని డాక్టర్ ఖాన్ గారు అంటున్నారు.

కుస్తీలో హైదరాబాద్ పహిల్వాన్ల ప్రతిభ

రెండోనాటి పందాలలో ఉద్రేకపూరితమైన దృశ్యాలు

హైదరాబాద్, మే 5

నేటిసాయంకాలం ఘోషామహాలు స్టేడియమ్‌లో జరిగిన రెండవనాటి జాతీయ కుస్తీఛాంపియన్‌షిప్ పోటీలు ఐదూ ప్రేక్షకులకు ఉద్రేకం కలిగించేటట్టివిగా ఉండినవి ఈఐదుకుస్తీ పందాలలో ముఖ్యమైనది హైదరాబాద్ పహిల్వాన్ మహమ్మద్ గౌస్ (140 పౌన్లు) నాగపూర్ పహిల్వాన్ గెయిండ్ లాలులమధ్య జరిగింది. వీరిద్దరికీ 18 నిమిషాలు టైమిచ్చారు: కానిఎవ్వరూ ప్రత్యర్థిని చిత్తుచేయజాలక పోయినారు హైదరాబాదు పహిల్వాను మొదటి నుంచీ తన మల్ల విద్యాప్రావీణ్యం చూపి ప్రత్యర్థికంటె మిన్నగాఉన్నట్లు కనిపించాడు. పోటీ డ్రా అయింది ఈఇద్దరు రేపు మళ్ళా కుస్తీపట్టుతారు

115 పౌన్ల తూకం కల పహిల్వాన్ల మధ్య జరిగిన మొదటి కుస్తీలో బొంబాయి పహిల్వాన్ శ్రీ శ్యామ్ దేశ్‌ముఖ్ కొల్హాపూర్ పహిల్వాన్ శ్రీ కేశవ్‌లాండేను ఆరు నిమిషాల్లో ఓడించాడు. రెండవ కుస్తీ నాగపూరు పహిల్వాన్ గులాబు, హైదరాబాద్ పహిల్వాన్ ఖలీదుల మధ్య జరిగింది పది నిమిషాలపాటు జరిగిన ఈ కుస్తీ బహు ప్రేక్షణీయంగా ఉంది. కాని ఎవ్వరూ ప్రత్యర్థిని ఓడించ జాలక పోయినారు. డ్రా అయింది. వీరు రేపు మళ్లా కుస్తీ పట్టుతారు. 125 పౌనుల తూరంగల పహిల్వాన్‌ల మధ్య జరిగిన కుస్తీలో మొదటిది కొల్హాపూర్ పహిల్వాన్ గులామ్ సింగ్ నాగపూర్ పహిల్వాన్ జాదవ్‌ల మధ్య, నాగపూర్ పహిల్వాన్ దేవీసింగ్ హైదరాబాదు పహిల్వాన్ శంకరలాల్ మధ్య జరిగాయి. మొదటి నుంచి జాదవ్ తన ప్రతిభా విశేషాన్ని ప్రదర్శించాడు. ఈ కుస్తీకి 12 నిమిషాలు టైమిచ్చారు. కాని 2మినిట్లు 7సెకండ్లలోజాదవ్ ప్రత్యర్థిని చిత్తుచేయగలిగాడు రెండోకుస్తీలో శంకర్‌లాల్ జయించినట్లు ప్రకటించబడింది. 2 నిమిషాలు కుస్తీ పట్టిన తరువాత తన చేయి బెణికిందని చెప్పి దేవీసింగ్ విరమించుకున్నాడు.

రేపు 5 కుస్తీలు జరుగుతవి. వీటిలో ముఖ్యమైనది ఇద్దరు సుప్రసిద్ధ పహిల్వానులు జ్ఞానీరామ్(సర్వీసులు) నాగపూరు పహిల్వాన్ రామచందర్ల మధ్య జరిగే కుస్తీ.

తొలి చర్చలలో పోలెండు, జెక్ దేశాలకు ప్రవేశం

పశ్చిమ రాజ్యాల వైఖరిపట్ల రష్యా విచారం

లండన్, మే 5

శిఖరాగ్ర సమావేశానికి ముందుగా జరిగే తొలిచర్చలలో పోలెండు, జెక్ స్థానియాలకు కూడా ప్రవేశ మివ్వాలనే ప్రతిపాదనను అంగీకరించనందుకు విచారాన్ని వెలిబుచ్చుతూ రష్యా ఈ రోజున పశ్చిమ రాజ్యాలవారికి మూడు లేఖలు పంపినది.

రష్యా విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమీకో ఈ రోజున మాస్కోలో బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి రాయబారులకు ఈ లేఖలను అందజేశారు. పోలెండ్, జెకోస్లావేకియాలు పాల్గొనుటవల్ల సంభాషణలు సత్ఫలితాలను ఇవ్వగలవని ఆలేఖలో తెలుపబడినదట.

అంతేకాక శిఖరాగ్ర సమావేశం జరగడంలో ఆలస్యానికి ఏదైనా కారణమున్నట్టయితే దానికి రష్యా బాధ్యత ఏమీ లేదని, రష్యా ఉద్దేశాలకు విరుద్ధంగా ఈ ఆలస్యం జరుగుతున్నదని కూడా ఆ లేఖలో కలదట.

ట్రేడ్ యూనియన్ రిజిస్టరు

హైదరాబాదు, మే 5

1926 నం. ఇండియన్ ట్రేడ్ యూనియన్ల చట్టం క్రిందరిజిస్టర్డ్ సర్జికల్ డెస్సింగ్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ రిజిస్టరుచేయబడింది. దీనికి శ్రీ ఆమోలక్ రాం అధ్యక్షుడుగాను, శ్రీ యం. ఎ. రసూల్ ప్రధానకార్యదర్శిగాను వున్నారు.

విషాన్న భోజనం ప్రమాదాలు

లోక్‌సభలో చర్చకు అనుమతి

న్యూఢిల్లీ, మే 6

పశ్చిమ బోటలోమ, కేరళలోని ఇతర ప్రాంతాలలోను వలువురి మరణానికి కారణమైన విషంకలిసిన ఆహార పదార్థాల వినియోగం నిలిపి వేయడానికి చర్యలు తీసుకోవాలని లోక్‌సభలో స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగారు ఈరోజున ప్రభుత్వాన్ని కోరారు.

బొంబాయి నుంచి ఒక ఓడ ప్రమాదవశాత్తు కలిసిన ఆహార పదార్థాలను కొచ్చిన్, టుటికోరిన్, మరి కొన్ని ఇతర రేవులకు తీసుకొని వచ్చిందని పత్రికలలో పడిన వార్తలను పురస్కరించుకొని ఈ విషయంపై ఒక గంట సేపు చర్చ జరపడానికి ఇవ్వబడిన నోటీసును స్పీకర్ అనుమతి నిచ్చారు.

ఈ చర్చ గత దీపావళి సందర్భంలో కాణాసంచా పేలుడు సంఘటనపై జరిగిన మాదిరిగానే ఉంటుందని స్పీకర్ అన్నారు "కాణాసంచా ఎక్కడికి పంపితే అక్కడ పేలుడు సంఘటనలు సంభవించి అనేక మంది ప్రాణాలు కోల్పోయారు

ఇప్పుడు ఈ కేసులో ఆ పదార్థం (విషం కలిసిన ఆహార పదార్థం) ఎక్కడెక్కడికి వెళ్ళిందో అక్కడిక్కడ ప్రమాదం సంభవించినది.

శ్రీ టి. సి. ఎ. మీనన్ (కేరళ కమ్యూనిస్టు) అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ స్పీకర్ ఈ నోటీసును రద్దుచేయాలా, రక్షణ మంత్రులతో సహా మంత్రులందరికీ ఇస్తున్నానని అన్నారు

మరో నాల్గు విషాన్న భోజనం కేసులు

పాల్ఘాట్, మే 6

విషాన్న భోజనం లక్షణాలు కల మరో నాల్గు కేసులు నిన్న ఇక్కడి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చుకోబడినవి.

చికిత్స చేసిన తరువాత వీరిలో నుంచి ఒకడిని డిస్చార్జి చేశారు, తక్కిన వారు కోలుకుంటున్నారు.

వీరు కాక ఇలాటి లక్షణాలే కల మరొక వ్యక్తి ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చుకోబడినాడు

పశ్చిమ బెంగాలు జిల్లాలో క్షామ పరిస్థితులు

భారతప్రభుత్వం ఆహారం పంపుతున్నదని శ్రీ జెయిన్

న్యూఢిల్లీ, మే 6

నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయాన పశ్చిమ బెంగాలు లోని పశ్చిమ దినజీపూరు జిల్లా క్షామ పరిస్థితుల విషయమై ప్రస్తావన జరిగింది.

ఆ జిల్లాలో పరిస్థితి క్లిష్టంగానే ఉన్నదని ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ అంగీకరించారు. ఐనప్పటికీ. ఆహార ధాన్యాలోటును భర్తీ చేయడానికి, ధరలు పెచ్చుకుండా చేయడానికి భారత ప్రభుత్వం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి తగినంత ఆహార సామగ్రిని పంపుతున్నదని ఆయన తెలిపారు. పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రి నుండి వచ్చిన సమాచారాన్ని బట్టి రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రాంతానికి బియ్యము, గోధుమలు శీఘ్రంగా, విశేషంగా పంపుతున్నట్లు తెలుస్తున్నదని మంత్రి అన్నారు.

పశ్చిమబెంగాలులో పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం వద్ద తగిన నిల్వ ఆహార ధాన్యాలు ఉన్నాయనీ, పరిస్థితులను అదుపులో ఉంచగలమన్న విశ్వాసం తమకు ఉన్నదనీ మంత్రి డా॥ నివాస్ రంజన్ రే ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు.

రెండవ నౌకా నిర్మాణ కేంద్రం

కొచ్చిన్‌వద్ద నెలకొల్పాలని కేరళ పార్లమెంట్ సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 6

కేంద్ర ప్రభుత్వం స్థాపించదలచిన రెండవ నౌకా నిర్మాణ కేంద్రం కొచ్చిన్ వద్ద నెలకొల్పబడాలని కేరళలోని పార్టీలు, సంస్థలు ఆందోళన చేయాలని కేరళనుంచి పార్లమెంట్‌కు ఎన్నుకోబడిన కమ్యూనిస్టు సభ్యులు ఇద్దరు-శ్రీ ఎ. కె. గోపాలన్, శ్రీ టి. సి. మీనన్-నేడు ఒక సంయుక్త ప్రకటనలో ఉద్ఘాటించారు

కొచ్చిన్‌లో సమస్త సదుపాయాలు ఉన్నప్పటికీ, రెండవ నౌకా నిర్మాణ కేంద్రాన్ని కాంగ్లీలో నెలకొల్పేటట్లు చేయటానికి ప్రయత్నాలు జరుగుతున్నవని, కేరళ ప్రజలు ఈ ప్రయత్నాలను ప్రతిఘటించాలని వారుఅన్నారు.

విద్యార్థులకు ఉత్తమ సాహిత్యంపై అభిరుచికల్గించాలి

శ్రీ సయ్యిదైన్ ప్రసంగం

న్యూఢిల్లీ, మే 5

ఉపాధ్యాయులు విద్యార్థుల అభిరుచులను సంస్కరించి, వారికి మేలిరకం సాహిత్యంపై అభిమానం కల్గేటట్టు చూడాలని ఇండియా ప్రభుత్వ విద్యా సలహాదారు శ్రీ కె.జి. సయ్యిదైన్ ఈ వారాల యిక్కడ గ్రంథ పఠనపై జరిగిన జాతీయ మహాసభలో ప్రారంభోపన్యాసం చేస్తూ విజ్ఞప్తి చేశారు.

ఆయన తన ప్రసంగంలో యింకా ఇలా అన్నారు:-

"ఇండియాలో అధిక సంఖ్యాకులు నిరక్షరాస్యులు అంతేకాక భారతీయ భాషలలో తగినన్ని మంచి పుస్తకాలు లెలువడడం లేదు. ఈ సమస్యను పరిష్కరించే మార్గమేమిటో ఈ మహాసభవారు పరిశీలించవలసి ఉంది.

మన విద్యా వ్యవస్థలో విద్యార్థులకు అవసరమైన అంశాలను, సమాచారాన్ని నూరి పోయడమే ప్రధానంగా పరిగణించబడుతోంది.

విద్యార్థులకు గ్రంథపఠనలో ఆసక్తి లేదనే అభియోగం సత్యదూరమైనది. విద్యార్థులచేతిలో మంచిపుస్తకాలు పెట్టి వాటిని చదవడం ఎలాగో వారికి బోధించినట్లయితే, వారు తప్పక గ్రంథలోలులౌతారనడానికి సందేహంలేదు. నీతి బోధకమైన పుస్తకాలే విద్యార్థుల చేతచదివించాలని పట్టుపట్టకూడదు. నీతి బోధకమైన పుస్తకాలనీ, యితరమైనవి పుస్తకాలే మంచి చెడ్డవనీ భావించకూడదు. మంచిపుస్తకాలు ఏవి అనేది నిర్ణయించడంలో విశాలమైన దృక్పథాన్ని అవలంబించాలి.

గడచిన కొలది సంవత్సరాలలో మేలిరకం సాహిత్యాన్ని ప్రోత్సహించడానికి అనేకచర్యలు తీసుకోబడ్డాయి శిశువులకు, వయోజనులకు సంబంధించిన సారస్వతోత్పత్తిని ప్రోత్సహించడానికి విద్యామంత్రిత్వశాఖవారు అనేక బహుమతి పథకాలను రూపొందించారు. సరసమైన వెలకు ప్రజాసాహిత్యాన్ని వెలువరించే నిమిత్తం జాతీయ గ్రంథమండలి, దక్షిణభారత గ్రంథమండలి ఏర్పాటు చేయబడ్డాయి. శ్రీ శంకర్ పూనికవల్ల బాలల గ్రంథమండలి ఒకటి ఏర్పాటు చేయబడింది. సాహిత్య అకాడమీ, రాష్ట్రీయఅకాడెమీలు భారతీయ సారస్వతానికి యథాశక్తిగా దోహదం చేస్తున్నాయి గ్రంథాలయోద్యమాన్ని సర్వోన్ముఖంగా అభివృద్ధి చేయడానికి కృషిజరుగుతోంది.

పండితులన్నా, గ్రంథాలన్నా, శక్తివంతులు ప్రదర్శించడం మనలో పరంపరానుగతంగా వస్తున్న సంప్రదాయం. ఈ శక్తిసంపత్తులను ఊతగా గొని దేశంలో గ్రంథ పఠనను వ్యాప్తిలోకి తేవలసి ఉంది. గ్రంథ పఠనవల్ల మన జీవితాలు మరింత సంపన్నమై సార్థక్యం చెందుతాయి.

ఇరాక్ ఎన్నికలలో ప్రధాని పక్షానికి ఘన విజయం

బాగ్దాద్, మే 6

నిన్నటితో పూర్తిఅయిన ఇరాక్ ఎన్నికలలో ప్రధాని నూరిసయిద్ వర్గానికి ఘనవిజయం లభించినది.

జాతీయ అసెంబ్లీలోని మొత్తం 145 స్థానాలలోనుంచి 130 స్థానాలు ప్రధాని వర్గంవారు గెలుచుకున్నారు. ఈ 130 లో నుంచి 129 మంది పోటీలేకుండా నెగ్గారు. మిగతాస్థానాలను నూర్ సయిద్ విధానాలను బలపరుస్తున్న స్వతంత్రులు గెలుచుకున్నారు.

నూత్నపార్లమెంటు సమావేశాన్ని వచ్చే శనివారంనాడు రాజు ఫైసల్ ప

12వ ఆఖరి వారం!

ఏ.వి.ఎం వారి
భూకైలాస్ (తెలుగు)
దర్శకత్వం: కె.శంకర్
AVM ప్రొడక్షన్సు

అలంకార్
సికింద్రాబాద్

ఆటల సమయాలు:
6-00, 9-30.

- కర్ణాటక రిలీజ్ -

(Trupix)

విజయవంతమైన 13 వ సంయుక్త వారం!

జసంత్ పిక్చర్స్ వారి

శ్రీరామ భక్త హనుమాన్
(తెలుగు)

రాహత్ మహల్ — ముషీరాబాద్
రామా — కొత్తగూడెం
ప్రభాత్ — ఖమ్మం

(Cima) - పూర్ణా రిలీజ్ -

నేడే చూడండి! రేపే చూడండి!!

పొన్నలూరి బ్రదర్స్ వారి

శోభ

ఎన్.టి. రామారావు, అంజలీదేవి, రాజసులోచన, ముక్కామల, రేలంగి, హేమలత, డాక్టర్ శివరామ కృష్ణయ్య, రమణారెడ్డి

సాగర్ — హైదరాబాద్
చిత్ర — సికింద్రాబాద్
మార్కండేయ — పరకాల

(Cima) - పూర్ణా రిలీజ్ -

విజయవంతమైన 10 వ సంయుక్త వారం!

బి. ఏ. ఎస్. ప్రొడక్షన్స్ వారి

'చెంచులక్ష్మి'

నటీనటులు:
అంజలీదేవి,
నాగేశ్వరరావు,
ఎస్. వి. రంగారావు,
రేలంగి,
ఎ. వి. సుబ్బారావు,
పుష్పవల్లి,
సంధ్య,
ఇ. విజయలక్ష్మి,
గుమ్మడి
(గెస్టు ఆర్టిస్టు)

దీపక్ మహల్
హైదరాబాద్
ప్యారడైజ్
సికింద్రాబాద్
రాణిరాజేశ్వరి
పరకాల

ఆటల సమయాలు: 6-15, 9-30

(Cima) - నవయుగ రిలీజ్ -

దేవరకొండలో దళిత జాతి సంఘ స్థాపన

దేవరకొండ, మే 6

మహబూబ్‌నగర్ జిల్లా దేవరకొండ తాలూకా దళిత జాతి సంఘ సేవకులు మే 2 వ తేదీన దేవరకొండలో సమావేశమై, తాలూకా దళితజాతి సంఘాన్ని స్థాపించారు. ఈ సంఘానికి శ్రీ ఏకుల దానయ్యగారు అధ్యక్షులుగా ఎన్నికైనారు. శ్రీ ఆకూరు ముత్తయ్యగారు ఉపాధ్యక్షులుగాను, శ్రీ బద్దిలింగయ్యగారు ప్రధాన కార్యదర్శిగాను, శ్రీ వనుపుల లక్ష్మయ్యగారు కార్యదర్శిగాను, శ్రీ పోలె శ్రీరాములుగారు కోశాధికారిగాను ఎన్నికైనారు 11 మందితో కూడిన కార్యవర్గాన్ని కూడా ఎన్నుకోవడమైనది.

(సాంగ్లి) బొంబాయి, మే 5

ఎన్నికల సమయంలో నర్తోదయ కార్య కర్తలు ఏ పార్టీకనవున పని చేయకూడదని ఆచార్య వినోబాభావే నేడు ఇక్కడ అన్నారు.

అవసరమైన రంగాలలో సాంకేతిక సిబ్బంది కొరత

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ విమర్శ

న్యూఢిల్లీ, మే 5

కేంద్రంలో సాంకేతిక సిబ్బందిని అతిగా కేంద్రీకరించటాన్ని పార్లమెంట్ విమర్శించినది

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నేడు పార్లమెంట్‌కు సమర్పించిన నివేదికలో సాంకేతిక సిబ్బంది అవసరమైన రంగాలలో కొరత ఏర్పడినదనీ, కేంద్ర ప్రభుత్వ పరిపాలనా యంత్రంలో మాత్రం వీరి సంఖ్య పెరుగుతున్నదనీ కమిటీ విమర్శించినది.

సాంకేతిక నిపుణుల సలహాలను అనుసరించి, ఖర్చు విషయమై క్రమబద్ధమైన ప్రణాళికను తయారు చేయడంలోనేమి, ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన ఖర్చులకు అంచనాలను వేయడంలోనేమి, పరిపాలనా శాఖలు సాంకేతిక నిపుణుల అవసరతను గుర్తించటం ముదావహమనీ, అయితే ప్రతి మంత్రిత్వ శాఖ కూడా తమ శాఖకు కొంతమంది సాంకేతిక నిపుణులను నేటాయించుకొనటం గర్హనీయమనీ కమిటీ తన నివేదికలో పేర్కొన్నది సాంకేతిక రంగాలలో సిబ్బంది కొరత తీవ్రమైన సమయంలో కేంద్ర ప్రభుత్వ నచివాలయంలో సాంకేతిక సిబ్బంది అతిగా పెంగటం సబబుకాదని కమిటీ విమర్శించినది సాంకేతిక సిబ్బందిని సర్దుబాటు చేసే విషయం జాగ్రత్తగా పరిశీలించాలని కమిటీ ప్రభుత్వాన్ని కోరినది.

కార్మిక వార్తలు

హైదరాబాద్, మే 5

1958 ఫిబ్రవరి నెలలో రెండు సమ్మెలు జరిగినవి. 2,493 మంది కార్మికులు పాల్గొన్నారు. 7,844 మంది మనుషులు ఒక రోజు చేయగలపని నష్టమైంది. అంతకు ముందు నెలలో జరిగిన 8 సమ్మెలలో 4,958 మంది కార్మికులు పాల్గొనగా 15,208 మంది ఒక రోజు చేయగలపని నష్టమైనది.

రాష్ట్రంలోని రెండు జవుళి మిల్లులలో గైర్ హాజరీ శాతం ఫిబ్రవరి నెలలో 13.7 అంతకు ముందు నెలలో ఒక మిల్లులో గైర్ హాజరీ శాతం 11

సమాచారాలు:

ఫిబ్రవరిలో జరిగిన ప్రమాదాల సంఖ్య 221. అందులో ఘోర మరణకారకము 17 తీవ్రమైనవి 202 చిన్నవి. అంతకు ముందు నెలలో 157 ప్రమాదాలు జరిగినవి ఘోర మరణకారకం, 17 తీవ్రమైనవి. 189 స్వల్పమైనవి

ఈ నెలలో వివిధ కార్మిక శాసనాల నిబంధనల క్రింద యినస్పెక్టర్లు 28,051 యూనిట్లను తనిఖీ చేశారు ఇందులో 748 యూనిట్లు ఫ్యాక్టరీల చట్టం క్రింద 1,144 వేతనాల చెల్లింపు చట్టం క్రింద, 294 కనీస వేతనాల చట్టం క్రింద, 20,870 షాపులు, ఎస్టాబ్లిష్ మెంట్ల చట్టం క్రింద తనిఖీ చేయబడినవి.

మార్చి నెలలో 16 మరణకారక కేసులు 8 శాశ్వత కేసుల సందర్భంలో మొత్తం రు. 27,799.48 లు నష్ట పరిహారం చెల్లించబడింది అంతకు ముందు నెలలో 9 మరణకారక కేసులకు గాను చెల్లించిన నష్టపరిహారము మొత్తం రు 18,344 లు. కార్మిక శాఖాధికారులకు ఫిబ్రవరి నెలలో 111 ఫిర్యాదులు చేరినవి అంతకుముందు నెలలో వచ్చిన ఫిర్యాదుల సంఖ్య 128. మార్చి నెలలో యిండ్లలోను, బయటనూ ఆడే క్రీడలలో పాల్గొన్న కార్మికుల గరిష్ట సంఖ్య 189.

అహమ్మదాబాద్ కార్మిక సంక్షేమ కేంద్రంలో ఆంగ్లము, ఉర్దు, తెలుగు, హిందీ భాషలలో 5 యోజన విద్యా తరగతులు నిర్వహించబడుతున్నవి.

షోలిట్జర్ బహుమతులు

న్యూయార్కు, మే 5

"ఇక్ హోంవార్డు ఆంజిల్" అనే ప్రూడ్వే నాటకానికి "ఎ డెత్ ఇన్ ది ఫ్యామిలీ" అనే నవలకు పులిట్జర్ బహుమతులు ఇవ్వబడినవి.

సామ్యూయెల్ బార్బర్ రచించిన అమెరికన్ ఆపెరా "వానెస్సా" కు కూడా ఒక బహుమతి ఇవ్వబడింది "ఎ డెత్ ఇన్ ది ఫ్యామిలీ" అనే నవల సర్వీయ జేమ్స్ ఆగీ రచించినది

అంతర్జాతీయ వార్తలను చక్కగా రిపోర్టు చేసినందుకు న్యూయార్కు టైమ్స్ పత్రికకు బహుమతి ఇవ్వబడినది. పులిట్జర్ బహుమతులు ప్రారంభించి 41 సంవత్సరాలయింది కాని ఇంత వరకు ఈ బహుమతి ఏ వార్తా పత్రికకు కాని, వార్తా సంస్థకు కాని ఇవ్వబడలేదు. ఇదే మొదటి సారి.

ప్రఖ్యాత కాలనిస్టు వాల్టర్ లిప్‌మన్‌కు ప్రత్యేక ప్రశంసా పత్రం ఇవ్వబడింది.

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహాసమ్మేళనం

హైదరాబాద్ సమావేశాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి

విజయవాడ, మే 5

హైదరాబాద్‌లో మే 11, 12, 13 వ తేదీలలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహా సమ్మేళనమును జయప్రదంచేయాలని రాష్ట్రీయ ఆయుర్వేద మహా మండలి స్థాయి సంఘం వారు ఆయుర్వేద వైద్యులను, ఆయుర్వేద అభిమానులను ప్రార్థిస్తున్నారు. ఈ మహా సమ్మేళనానికి రాష్ట్ర అసెంబ్లీ స్పీకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు అధ్యక్షత వహిస్తారు లోక్ సభ స్పీకరు శ్రీ అనంతశయనం అయ్యంగారు ప్రారంభోత్సవం చేస్తారు.

స్థాయి సంఘ సభ నిన్న శ్రీ వి.టి. వి రామానుజ స్వామిగారి అధ్యక్షతను జరిగింది. మహామండలి కార్యదర్శిగా పని చేయవద్దని శ్రీ కవిరాజ్ మోహన్‌ను ఆదేశించే తీర్మానాన్ని సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు. మండలి నియమాలకు, ప్రతిష్ఠకు భంగం కలిగించే పనులు శ్రీ కవిరాజ్ చేస్తున్నారనీ, మండలి తీర్మానాలకు భిన్నంగా ప్రవర్తిస్తున్నాడనీ, మండలి అనుమతి పుచ్చుకోకుండా వి.ఎమ్.పి. సర్టిఫికెట్లు జారీ చేసి అక్రమంగా డబ్బు సంపాదిస్తున్నాడని స్థాయి సంఘంవారు తమ తీర్మానంలో ఆరోపణలు చేశారు. హైదరాబాదులో జరుగనున్న ప్రథమ ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేదమహాసమ్మేళనకు విరుద్ధంగా శ్రీ కవిరాజ్ మోహన్ ప్రచారం చేస్తున్నాడని గూడా తీర్మానం చెప్పుచున్నది.

ఆంధ్రాయుర్వేద పరిషన్మహా సభలు

ఆంధ్ర ఆయుర్వేద పరిషన్మహాసభలు కృష్ణాజిల్లా మోపిదేవి గ్రామమున మే 26, 27, 28 తేదీలయందు శ్రీ శతావధాని, పండిత వి. టి. వి. రామానుజస్వామిగారి అధ్యక్షతను జరుగును దీనికి ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ శాఖామంత్రి కళా వెంకటరావుగారు ప్రారంభోత్సవము జేసెదరు విశ్వవైద్య పరిషత్సభ్య శ్రీ ఆయుర్వేదాచార్య ధన్వంతరి రఘోత్తమాచార్యగారి అధ్యక్షతన జరుగును పిమ్మట శ్రీ విషగ్రస్త డా॥ అచంట లక్ష్మీపతిగారు ప్రారంభించెదరు. శ్రీ కొమర్రాజు రాజాగారు పతాకోత్సవము జేసెదరు. ఇదిగాక పట్టభద్ర సభ్యుడు శ్రీ విశ్వేశ్వర పేటూరి శంకరశాస్త్రిగారి అధ్యక్షతన జరుగును. దీనికి శ్రీ శ్రీ వాసిరెడ్డి రాజారామ గోపాలకృష్ణ మహేశ్వర ప్రసాద్‌గారు ప్రారంభోత్సవము జరిపెదరు. మరియు విశ్వవైద్య పరిషత్ చర్చలలో ఆంధ్ర దేశమందలి ప్రముఖ పండితులు పాల్గొనెదరు.

ప్రభుత్వ జాతీయ కిరణ కార్యక్రమాలు

రామరాజ్య పరిషత్ అధ్యక్షుని విమర్శ

హైదరాబాద్, మే 5

దేశం గడ్డలో పుట్టి పెరిగిన ఆశయాలను భారత దేశంలోని ఏ జాతీయ ప్రభుత్వమూ విడనాడ కూడదని, యావద్భారత రామరాజ్య పరిషత్ అధ్యక్షుడు స్వామి కర్ పాత్రీజీ మహారాజ్ ఈ రోజున ఇక్కడ అన్నారు.

తనకు తెలిసినంత వరకూ ఈ విషయంలో కచ్చితమైన ఒక విధానం అవలంబించ బడడంలేదనీ ప్రజల శ్రేయస్కాలిక సంతృప్తికి ప్రాముఖ్యం ఇవ్వబడుతున్నదనీ స్వామిజీ అన్నారు

ఆంధ్రప్రదేశ్ పర్యటనా నంతరం రాజధానికి విచ్చేసిన శ్రీ స్వామిజీ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ ప్రభుత్వం వారి జాతీయకరణ విధానాలు అశాంతం కలిగించేటటువంటివిగా ఉన్నవనిఅన్నారు. సొంత ఆస్తిపాస్తులను కాకులపాలుచేసి ప్రభుత్వం ప్రజలను బహిరంగంగా దోచే విధానాన్ని అవలంబిస్తున్నదని స్వామిజీ అన్నారు. భూమి సంస్కరణలనుగూర్చి స్వామిజీ ప్రస్తావిస్తూ, కమతాలకుగరిష్ట పరిమాణం నిర్ణయించి, ఆ ప్రమాణానికి మించిన భూమిని ప్రభుత్వం తీసుకుని నష్టపరిహారం చెల్లించకుండా ఉంచుకొన్నట్లయితే వారిపై సత్యాగ్రహం చేయవచ్చునని భూమి పాకుబాటులను కలిగించగూడదని అన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్మికవిధానాన్ని గూడా స్వామిజీ విమర్శించారు. పని భార్య ఉండగా మరొక పెండ్లి చేసుకొనగూడదని నిర్బంధించే చట్టాన్ని ఆయన విమర్శించి, ఈ చట్టాన్ని ముస్లిములకుగూడా ఎందుకు వర్తింపజేయగూడదో తనకు బోధపడటం లేదనీ అన్నారు.

తమ సంస్థ విషయమై స్వామి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి అధ్యక్షతన జరుగుచున్నదనీ, ఇందులో పాల్గొనవలసిందిగా ఆహ్వానించారనీ, ఆ సభకు తాను హాజరుకాలేకపోయినందుకు విచారిస్తున్నానని స్వామిజీ అన్నారు.

ఆకాశవాణి

గురువారం, మే 8, 1958

హైదరాబాద్

416.4 మీటర్లు (740 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-50 సుప్రభాతం: కార్యక్రమ వివరణ 7-00 తెలుగున వార్తలు 7-15 అర్. స్వామినాథన్ 7-45 కన్నడమున వార్తలు 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హిందూస్థానీ సంగీతపాఠం 8-45 ప్రాంతీయ సుగమ్ సంగీత్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 రాగధారి 12-50 మరాఠీలో వార్తలు 1-00 మహిళా మండలి 1-30 లయవిన్యాసము 1-50 తెలుగున వార్తలు 2-00 అంతర్జాతీయ రెడ్ క్రాస్ దినం: ప్రసంగం 2-10 ఉర్దూలో వార్తలు 2-20 విశ్వకవి టాగూర్ ప్రసంగము (హిందీ) 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ; విశేషాలేమిటి? లలిత శాస్త్రీయ సంగీతము, పరిచయ ప్రసంగము, 'విశ్వకవి' రవీంద్రుని జయంతి సందర్భమున ఏర్పరచిన కవిసమ్మేళనము, ఇందు పాల్గొనువారు: దేవులపల్లి వెంకట కృష్ణశాస్త్రి, దాశరథి, మల్లవరపు విశ్వేశ్వరరావు, సి. నారాయణ రెడ్డి, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 ప్రపంచ రెడ్ క్రాస్ దినము. పరిచయ ప్రసంగములు, కె. సి. వెంకటరావు, వి.ఎస్. నారాయణరావు, కె. అచ్చమాంబ 7-30 ఆధునిక వచన సాహిత్యరీతులు: నవల (ప్రసంగము) త్రిపురనేని గోపీచంద్ 7-45 రాగం, తానం, పల్లవి టి. కె. రాధాకృష్ణన్: వేణువు 8-30 కలకత్తానుండి రికార్డు 8-55 వీరామ సంగీతము 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ప్రకటింపబడును 10-00 టాగూర్ రచనలలో కూర్చిన సంగీత నాటిక 10-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తిరంజని 7-00 తెలుగున వార్తలు 7-15 అంజలి పుష్పాలు సోదరులు, సాదస్వరం 7-45 సంగీతశకలం 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 మహిళా మండలి 1-30 శాస్త్రీయ సంగీతము 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగున వార్తలు 7-15 ప్రపంచ రెడ్ క్రాస్ దినము 7-30 ఆధునిక వచన సాహిత్య రీతులు, నవల 7-45 రాగం, తానం, పల్లవి 8-30 కలకత్తా నుండి 8-55 విరామ సంగీతము 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 రాగిరంగ్ 9-30 భారతి కార్యక్రమము 9-35 ప్రకటింపబడును 10-00 టాగూర్ రచనలతో కూర్చిన సంగీత నాటిక 10-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

నాగా కొండలలో తిరిగి ప్రశాంతత

షిల్లాంగ్, మే 5

గత ఏప్రిల్ 29 వ తేదీనాడు కల్లోలాంతంగా ప్రకటించబడిన యునైటెడ్ మిజో, ఉత్తర కచార్ కొండ జిల్లాల్లో గత మూడు రోజులనుంచి మళ్ళీ ఎలాంటి సంఘటనలు జరగలేదని అస్సాం ప్రభుత్వం నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేసినది.

ఆ ప్రకటనలో ఇలా ఉన్నది: నాగా ద్రోహుల చర్యలను అరికట్టడానికి తగిన కట్టుదిట్టాలన్నీ చేయబడినవి జిల్లాలలో తిరిగి పోలీసు సిబ్బంది నియమించబడింది. కాని కొన్ని ప్రతికూల వాసనలు పట్టు ప్రశాంతిని పలిపించటం జరగలేదు.

లండన్, మే 5

బస్సుకార్మికుల సమ్మె ఫలితంగా లండన్‌లో నేటి ఉదయం ఆఫీసులు ఫ్యాక్టరీలకు వెళ్ళే ప్రజలు అనేక వేలమంది స్టేషన్లమీద, లేక కాలినడకన తమ గమ్యస్థానాలకు వెళ్ళారు

కొన్ని వివరాలు తెలుపుతూ, గామ రాజ్య పరిషత్తుకు రాజస్థాన్‌లో 18 స్థానాలు, మధ్యప్రదేశ్‌లో 5 స్థానాలు వస్తవని అన్నారు. పార్లమెంటులో తమ సంస్థకు ప్రాతినిధ్యం లేదని అన్నారు.

దేశంలో సుపరిపాలన నెలకొల్పి క్షేమ లాభాలను, అస్తిపాక్కులను కాపాడడమే తమ పరిషత్తు ఆశయమని స్వామిజీ తెలిపారు.

స్వామిజీ ఇక్కడినుంచి కలకత్తాకు బయలుదేరి వెళ్లారు.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

హైదరాబాద్
ఉస్మాన్‌గంజ్ ఫోన్: 42556
6-5-1958 మంగళవారం

సన్నబియ్యము పా॥	58-0-0 80-0-0
దొడ్డు బి॥ కొ॥	46-0-0 48-0-0
బి॥ అక్కుల్లు కొ॥	53-0-0 54-0-0
19వ నెంబరు	49-0-0 57-0-0
గొట్టెబియ్యం	42-0-0 48-0-0
24 నెంబరు బి॥	63-0-0 64-0-0
,,	67-0-0 70-0-0
కుసుమ బి॥ కొ॥	55-0-0 55-8-0
,,	58-0-0 60-0-0
ఢిల్లీ భోగాలు	57-0-0 57-8-0
,,	60-0-0 62-0-0
కె.12 బియ్యము	55-8-0 56-0-0
,,	58-0-0 60-0-0
తొన్నలు-తెల్లవి	88-8-0 85-0-0
పసుపు	48-0-0 50-0-0
కందులు	45-0-0 48-0-0
ఎర్రకందులు చి॥	42-12-0 43-8-0
పెసలు	54-0-0 58 0-0
మినుములు	58-8-0 54 8-0
లంకలు	— —
శనగలు	98 0-0 98 50
ఉలవలు	— —
తెల్లము	88-0-0 89-0-0
మిరి	180-0-0 191-0-0
చింతపండు	85-0-0 89-0-0
ఉల్లిగడ్డ	9-8-0 10-80
గోధుమలు	60-0-0 65-0-0
ఎర్రగోధుమలు	53-0-0 —
కుసుమలు	42-0-0 44-0-0
నువ్వులు	100-0-0 110-0-0
ఇలాతిపలుకు చి॥	60-0-0 —
ఇలాతిపలుకు పె॥	81-0-0 82-0-0
ఆముదాలు	— —
పత్తిగింజలు	29-0-0 30-0-0
నూనె 12 సేర్లు	15-8-0 15-9-0
కందిపప్పు పె॥	60-0-0 62-0-0
కందిపప్పు చి॥	54-0-0 57-0-0
మినప పప్పు	72-0-0 74-0-0
పెసర పప్పు	79-0-0 80-0-0
శనగ పప్పు	48-8-0 45-8-0
సిరశనగపప్పు	54-0-0 71-0-0
లంకపప్పు	44-0-0 45-8-0
ధనియాలు	54-8-0 78-12-0
యిలాతికాయ	57-0-0 58-0-0

ఇనుగుర్తి పంచాయతి కమిటీ వార్షిక సభ

ఇనుగుర్తి, మే 5

వరంగల్ జిల్లాలోని ఇనుగుర్తి గ్రామ పంచాయతి వార్షిక సభ గత నెల 30వ తేదీన సాయంత్రం 5 గంటలకు జరుపబడినది.

గ్రామ ప్రజలు దాదాపు వెయ్యి మంది పాల్గొనినారు గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ బద్దిరాజు గోవిందరావుగారు పంచాయతీ కార్యాలయాలు నియమించిన నివేదికను సభలో సమర్పించారు ఇటీవలే కనుపరచబడిన కార్యాలయ శ్రీ జి. వెంకటాచార్యస్యుగారు ప్రజలకు చదివి వినిపించారు. గత మార్చి 31 వరకు రు 11911-60 ఆదాయము తీసినట్టును, రు 58 8-60 ఖర్చు పెట్టినట్టు పంచాయతీ నివేదిక చెప్పుతున్నది పంచాయతీ స్థాపన జరిగిన తరువాత ఈ రెండు వ్యవధిలోనే గ్రామములో, వీధి లైట్లు వెలిగించటము, మంచినీటి పళ్ళాలు కట్టించడము గ్రామరోడ్లు మరమ్మతు చేయడము, కమ్యూనిటీ రేడియో సెట్టు స్థాపించడము మొదలగు కార్యక్రమాలు పంచాయతీవారు సాగించినారు వీటి అన్నింటికంటె ముఖ్యంగా 1957 ఏప్రిల్ నెలలో పంచాయతీ పథాన వారంవారం సంత జరుపబడుతున్నది. ఇట్టి వారసంతపైన పంచాయతీకి ఖర్చులుపోను వెయ్యి (1000) రూపాయిలు నికరమైన ఆదాయం వచ్చినది.

గ్రామ పెద్దలు శ్రీయుతులు మురళీధర్ రావు, డాక్టర్ నర్సింహారావు పాలకుర్తి యాదగిరి, శ్రీ రాంశంభయ్య, గండు అయిలయ్య మాట్లాడుతూ, పంచాయతీ కార్యక్రమాలలో ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు ఆత్యేక ఆహ్వానంపై విచ్చేసిన పెద్దలు శ్రీయుతులు నల్ల పిచ్చయ్య, యస్ శ్రీపతి, ముత్తినేని చంద్రయ్య ప్రజలకు సందేశము యిస్తూ, పంచాయతీ యొక్క విలువను గురించి నుడివిరి, సభకు అధ్యక్షతవహించినమహబూబాబాద్ డివిజను ఇన్సు పెక్టరుగారు మాట్లాడుతూ పంచాయతీ కార్యక్రమ నిర్వహణలో ప్రజలు సంపూర్ణ సహకారము ఇవ్వాలని అభ్యర్థించారు తర్వాత పంచాయతీ సర్పంచ్ శ్రీ గోపాలరావుగారు ధన్యవాదాలతో సభను ముగింపుచేశారు.

నగరంలో నేడు

నేటి మధ్యాహ్నం 12 గంటలకు ఉస్మానియా ఆస్పత్రి లెక్చర్ హాలులో రక్తకణాల వర్గీకరణ, సంయోగము మొదలగు విషయాలను వివరించే ఫిలిం ప్రదర్శించ బడుతుంది



ఇప్పుడు దొరుకుచున్నది
"నోవక్"
ఆటోమాటిక్ వియానో కంట్రోల్‌ను కలిగిన ప్రఖ్యాత వెర్టియన్ రేడియో
—: సోల్ డిస్ట్రిబ్యూటర్లు :—
హింద్ ఎలక్ట్రానిక్స్
ఆబిడ్ రోడ్ (ఫోన్ నెం: 4178) హైదరాబాద్
అనుమతి పొందిన డీలరు
కర్నాటక్ మ్యూజిక్ హౌస్
రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు
- Acme -

Autobat
SUPER POWER



సేల్స్ అండ్ సర్వీస్ స్టేషన్
ఆటోబాట్ సూపర్ పవర్ బ్యాటరీలు
ఒక ఏడాది గ్యారంటీ ఇవ్వబడును.
కార్లకు, టక్కులకు, ట్రాక్టర్లకు
గోఖలే పటేల్ (ప) లి.,
పాస్ట్ బొంబాయి, ముస్తఫా బిల్డింగ్
నిజాంపాహిరోడ్, హైదరాబాద్-1
(Khan & Sons)

ఆఖరి వేలం అమ్మకం

1958 మే 11 వ తేదీన దిగువ తెలిపిన 3 ఆస్తులు ఆఖరి సారిగా వేలం చేయబడును.

1. 16-4-485 నెంబరు గలిగి, ఉస్మాన్‌షాహీలో ఆర్. టి డి బస్ డిపో వద్దనున్న ఒక పళ్ళా పెంకుటిల్లు, 11-5-53 న ఉదయం 9 గంటలకు
2. సిద్దియంబర్ బజార్ సినిమాటోగ్రాఫు మీద ప్రస్తుతం అర్. గుప్త క్లాత్ మర్చంటు, అద్దెకు ఉంటున్న 2 పళ్ళా మల్లీలు 11-5-1953 మధ్యాహ్నం 3 గంటలకు
3. అమీర్‌పేటలో అద్భుతమైన ప్రదేశంలో ఉన్న ఒక పెద్ద ప్లాటు 11-5-58 న సాయంత్రం 5 గంటలకు వేలం చేయబడును.

గమనిక: మరతులు, నిబంధనలు మా నుంచి పొందవచ్చును.

మోడరన్ గవర్నమెంట్ & పబ్లిక్ ఆక్షనర్స్
మాలకుంట, గోషామహాల్, హైదరాబాద్
ఫోన్ నెం: 5887
- Naka -

పసిపిల్లల లివర్ మరియు స్ప్లీన్ వ్యాధులకు
జమ్మీవారి "లివర్ క్యూర్"
ప్రతి నెల కార్యక్రమం

మా ఖాతాదార్ల సౌకర్యార్థం, మా జాబ్బరు ఈ క్రింది స్థలములలో ప్రతినెల నిర్ణీతమైన తారీఖులలోను, సమయాలలోను, సలహాలిచ్చుటకు సిద్ధంగా ఉంటారు

గమనిక: సలహాలిచ్చు వేళలు ఉ॥ 9 నుంచి 11 వరకు, సా॥ 3 నుంచి 5 వరకు

స్థలము	తేదీ	అడ్రసు
నెల్లూరు	6-మే	అజంతా కేఫ్, గుంటూరోడ్డు
సికింద్రాబాద్	8-మే	తాజ్‌మహల్ హోటల్, సరోజినీదేవి రోడ్
హైదరాబాద్	9-మే	తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠి రోడ్
తెనాలి	12-మే	కన్యకా పరమేశ్వరి సత్రం
గుంటూరు	14-మే	మెడికల్ స్టోర్స్, కొత్తపేట
మచిలీపట్నం	10-మే	ఆనంద ఫార్మసీ, కెమిస్ట్స్, మెయిన్ రోడ్
రాజమండ్రి	13-మే	ఈశ్వర్ దాస్ & కో, ఇండుకంపెనీ ఏజంట్లు 8/101 జ్యోతినుపేట
భీమవరం	20-మే	ప్రసాద్ సన్స్ & కో, కెమిస్ట్స్
జంషెడ్‌పూర్	ప్రతినెల ఆఖరి ఆదివారం	ఆంధ్ర కెమికల్ & లిటరరీ సొసైటి, సాక్షి
ఖరగ్‌పూర్	4 మే	సాయునైటెడ్ మెడికల్ స్టోర్స్, కెమిస్ట్స్, అండ్ డ్రగ్గిస్ట్స్, ఎన్. టి 155 రైల్వే మార్కెట్

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్
—: శాఖలు :—

గుంటూరు కృష్ణమూర్తి బిల్డింగ్ 17/339, వాసవీ కళ్యాణ మండపం రోడ్, గాంధీ నగర్, పి. ఓ విజయవాడ	తిరుగుంటపూరి వీధి విజయనగరం సిటి	132/1, హరిసన్ రోడ్ కలకత్తా.

మీ వ్యాపార కేంద్రాలను, మీ గృహాలను
సంరక్షించుకొనటానికి
చార్ మినార్
ఆస్‌బెస్టోస్ సిమెంట్ ప్రొడక్ట్సును ఉపయోగించండి

చూడటానికి ఇంపుగా ఉండటం, పౌకధరలకు దొరకటం, ఎటువంటి ఇంటికైనా అనువుగా ఉండటం చార్ మినార్ ఆస్‌బెస్టోస్ ప్రొడక్టుల ప్రత్యేకతలు

మీ అవసరాలన్నింటికీ చార్ మినార్ సిక్సెస్, డక్కన్ ప్లాట్ షీట్లు, పైపులు తదితర ఎక్సెసరీలను కోరి లాభం పొందండి

మీకు సమీపంలో నున్న డీలరును కలుసుకోండి లేదా సచిత్ర కరపత్రాలకై వ్రాసి తెప్పించుకోండి

హైదరాబాద్ ఆస్‌బెస్టోస్ సిమెంట్ ప్రొడక్ట్సు లిమిటెడ్
సనత్‌నగర్, హైదరాబాద్-18

ధ్వని - ప్రతిధ్వని

"హాచిమంచి"

5 వ తరగతి నుండి ఇంగ్లీషు భాషా బోధన

ప్రభుత్వానికి బొంబాయి కార్పొరేషన్ విజ్ఞప్తి

బొంబాయి, మే 6

పాఠశాలలలో ఐదవతరగతి నుండి ఇంగ్లీషు భాషాబోధన ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ ఏకగ్రీవంగా తీర్మానించినది.

ఇప్పటికే 8 వ తరగతి నుండి ఇంగ్లీషుభాషా బోధన ప్రారంభించటం బొంబాయి రాష్ట్రంలో అమలులో ఉన్నది.

కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ హారిస్ తో సహా సంయుక్త మహారాష్ట్ర సభ్యులు అడుమంచి తీర్మానాన్ని ప్రతిఘటించారు.

తీర్మానంలో ఇలా పేర్కొనబడినది: "హైస్కూళ్ళలోనూ, కాలేజీలలోన విద్యాప్రమాణాలు క్రమంగా పడిపోవటంట్లు కార్పొరేషన్ ఆందోళన వ్యక్తపరుస్తున్నది. హైస్కూళ్లలో ఇంగ్లీషు భాషా బోధన తగినంత లేక పోవటం ఇందుకు ఒక కారణం".

నవ్యసాహితి సమితి నూతన కార్యవర్గం ఎన్నిక

హైదరాబాద్, మే 6

ఈనెల 4 వ తేదీన వేమనాంధ్ర కాపాలియంలో నవ్యసాహితీ సమితి సర్వసభ్య సమావేశం జరిగినది.

వచ్చేసంవత్సరానికి అధ్యక్షులుగా శ్రీ కుతుగంటి సీతారామయ్యగారు, ప్రధాన కార్యదర్శులుగా శ్రీయుతులు బోయి భీమన్న, కడదరోలు వెంకటరావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ పోతుకూచి సాంబశివరావు, కార్యదర్శిగా శ్రీ ఇనుకపల్లి దక్షిణామూర్తి, సమితి పత్రిక సంపాదకుడుగా శ్రీ వి. ఎస్. ఆర్. అప్పలనరసయశాస్త్రి, కోశాధికారిగా శ్రీ టి. వి. భద్రరాజు ఎన్నికైనారు.

అర్థిక సాహిత్య పాటక ఉప సంఘాల్లో కూడా తన్నికలు జరిగినవి

రూ. 100 బహుమతి

పోలవూర్‌లోని భవానీపేట కాస్త్రీయుడు శ్రీ కటుకూరు బాలాజీ కుమారుడు శ్రీ కుశాలాం తన్నికైన అలిగిఇంటినుండి వెళ్ళకుండా 15 రోజుల క్రితం ఎటో పారిపోయాడు. బాలుని వయస్సు 18 సంవత్సరాలు. నల్లని వర్ణం, పొడుగుగా, బక్కపలుచగా ఉంటాడు. తెల్లని కమీజు, పూనా పేంటు, గాంధీ టోపి ధరించి వెళ్ళిపోయాడు. తల్లి తండ్రులు చాలా వెదకి నిరాశ చెంది అన్నాహారాలు లేకుండా విలపిస్తున్నారు. కుశాలాం ఎక్కడ ఉన్నా ఈ ప్రకటన చూసిన వెంటనే తల్లి దేరవలెను. ఈ బాలుని తల్లి తండ్రులకు అప్పగించిన వారికి రాకపోకల ఖర్చులతోపాటు 100 రూపాయల బహుమతి కూడా ఇవ్వడును.

అగ్రికల్చరల్ బి.ఎస్.సి పరీక్ష మూడవభాగం ఫలితాలు

హైదరాబాద్, మే 6

గత మార్చి-ఏప్రిల్ లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన బి.ఎస్ సి. (అగ్రికల్చరల్) పరీక్ష III భాగం ఫలితాలు ఈ దిగువ ఇవ్వబడినవి.

ద్వితీయ శ్రేణి

174	175	176	177	178
180	181	182	188	184
185	186	187	188	191
193	194	195	197	198
202	205.			

ఉత్తీర్ణత పొందినవారు

179	189	190	192	196
199	206.			

ఖిలాయ్ ఉక్కు కర్మాగార నిర్మాణం చురుకుగా సాగుతున్నట్లు శ్రీ శ్రీవాత్సవ ప్రకటన

రాయపూర్, మే 6

ఖిలాయ్ ఉక్కుకర్మాగార నిర్మాణ కార్యక్రమం ఆశించిన విధంగా చురుగా కొనసాగుతున్నదని ప్రాజెక్టు జనరల్ మేనేజర్ శ్రీ ఎన్. శ్రీవాత్సవ నిన్నరాత్రి పత్రికా విలేఖరులతో అన్నారు.

ఈ సంవత్సరాంతం లోగా 2000 గృహాలనిర్మాణం పూర్తికాగలదని, ఇప్పటికే 1500 గృహాలకు పైగా నిర్మించబడినవి ఆయన వెల్లడించారు ముందుగా తయారుచేయబడిన కార్యక్రమం ప్రకారం దేశంలోని అన్ని ఉక్కు కర్మాగారాల నిర్మాణం చురుకుగా కొనసాగటానికి గాను ఖిలాయ్, రూర్కెలా, దుర్గాపూర్ ప్రాజెక్టులకు, న్యూఢిల్లీలోని హిందుస్తాన్ స్టీల్ లిమిటెడ్‌తో టెలిప్రింటర్ లైన్ ద్వారా గత వారం సంబంధం కలుపబడినదని ఆయన అన్నారు. కేంద్ర టెలిప్రింటర్ కలకత్తాలో ఏర్పాటు చేయబడినది. దేశంలోని ఉక్కు కర్మాగార నిర్మాణ స్థలాలు అన్నింటికీ న్యూఢిల్లీలోని సంస్థతో టెలిప్రింటర్ సౌకర్యం కలుగచేయడం వల్ల ప్రతి నిమిషం ఎక్కడ ఏ పని జరుగుతున్నదో తెలిసికొని కార్యక్రమాలు చురుకుగా కొనసాగించవచ్చు. ఖిలాయ్ ఉక్కు కర్మాగార నిర్మాణంలో ఇంతవరకు 21 కోట్ల రూపాయలు ఖర్చయినదనీ, యుద్ధ సామగ్రి తదితర పనిముట్ల రూపంలో రష్యా 64 కోట్ల రూపాయల ధనసహాయం చేసినదనీ ఆయన అన్నారు రష్యావద్ద అప్పుగా పుచ్చుకొన్న పై మొత్తం 12 సంవత్సరాలు దాటిన తర్వాత తీర్చవలసి వస్తుందనీ శ్రీ శ్రీవాత్సవ అన్నారు.

సంవత్సరానికి 775,000 టన్నుల ఉక్కును కర్మాగారం ఉత్పత్తి చేయటానికిగాను అవసరమైన ఫర్నేస్‌లు, రోలింగ్ మిల్లులు నిర్మించబడుతున్నవి. కర్మాగారయంత్రాలు అమర్చటంలో శిక్షణ పొందటానికిగాను కొందరు భారత ఇంజనీర్లు రష్యాకు పంపబడుతున్నారని ఆయన వెల్లడించారు.

తెలంగాణా ఉపాధ్యాయుల కోర్కెలు

ఈ విషయంగా స్పురింప జేసే విషయాలుగాని పేర్కొన బడలేదు. తెలంగాణా ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వరాదని ఆంధ్రజనత అసలు వ్రాయనే లేదు.

పైగా, అర్హులైనవారికి ప్రమోషన్లు ఇవ్వాలనే ధోరణిలోనే సంపాదకీయం వ్రాయబడినదన్న విషయం ఈ దిగువ ఉదహరిస్తున్న భాగం పిల్లి స్పష్టంకాగలదు.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సందర్భంలో జీతాల స్కేళ్ళు, ప్రమోషన్లు మున్నగు వాటికి సంబంధించి తెలంగాణా ఉపాధ్యాయులకు కొన్ని రక్షణలు ఇవ్వబడినవి. జీతాల స్కేళ్ళకు సంబంధించి అట్టే ఫిర్యాదులు లేవు గాని, ప్రమోషన్ల విషయంలో తెలంగాణా ఉపాధ్యాయులకు చాలా అన్యాయాలు జరిగినవని తెలంగాణా ఉపాధ్యాయుల సంఘం తరపున ప్రకటనలు వెలువడటమే గాక, తెలంగాణా జిల్లాల నుంచి కూడా అనేక లేఖలు మా కార్యాలయానికి వస్తున్నవి. ఈ విషయంలో రాష్ట్ర విద్యాధికారులు తెలంగాణా ఉపాధ్యాయులలో అలజడికి కారణభూతమైన అపోహలను తొలగించలేక పోవటం విచారకరం- లేక నిజంగానే అన్యాయాలు జరిగినవా? (ఈ ప్రశ్న తెలంగాణా ఉపాధ్యాయులకు వ్యతిరేకంగా వ్రాయబడినదని ఒక విలేఖరి అపోహ పడటం జరిగింది!) తెలంగాణా ఉపాధ్యాయులు చెప్పేదేమిటంటే ఖాళీలు ఏర్పడినప్పటికీ, అర్హులైనవారికి ప్రమోషన్లు ఇవ్వటం లేదు. ఈ ఫిర్యాదుల గురించి రాష్ట్ర ప్రభుత్వం సంతృప్తికరమైన విధంగా విచారణ జరిపించి ఉంటే ఇంత అలజడి జరిగేదికాదు."

ఆంధ్రజనత సంపాదకీయాన్ని మూడుభాగాలుగా విభజించవచ్చు. (1) ఉపాధ్యాయులకోర్కెలు (2) తమ కోర్కెలను సాధించటానికి ఉపాధ్యాయులు తలపెట్టిన పద్ధతులు (3) ఉపాధ్యాయుల ఉద్యమస్వరూపం

ఆంధ్రజనత సంపాదకీయాన్ని శ్రద్ధగా పరిశీలిస్తే అందులో "ఉపాధ్యాయుల కోర్కెల"కు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా వ్రాయబడలేదని గ్రహించగలరు. అందులో కంచు కాగడా పెట్టి వెదికినా, ఉపాధ్యాయుల కోర్కెలను తీర్చరాదన్న వాక్యం గాని, కోర్కెలను సాధించటానికి చేపట్టిన పద్ధతులను మాత్రం తీవ్రంగా విమర్శించటం జరిగింది. ఉపాధ్యాయులు సమ్మెలు, విధుల్లో జీరేగావులు నిరశనవ్రతాలు ఇత్యాది ప్రత్యక్ష చర్యలకు పూనుకొనటం అనుచితమన్న అభిప్రాయంతో వారు ఏకీభవించకపోతే ఏకీభవించకపోవచ్చు కాని ఉపాధ్యాయ వృత్తికి, తక్కిన వనులకు వ్యత్యాసం ఉన్నది ఉపాధ్యాయుల బాధ్యత గురుతరమైనది. వారి వృత్తికి ఒక విశిష్టత, పవిత్రత ఉన్నది వారి వృత్తిధర్మానికి, విధి బాధ్యతలకు ఈ ప్రత్యక్ష చర్యలు పూర్తిగా విరుద్ధం.

o o o

"తమరంటె తక్కువజీతాలు తప్పుకొంటున్న ఆంధ్రప్రాంతం ఉపాధ్యాయుల స్థితిగతుల గురించి శ్రద్ధ వహించకుండా, తెలంగాణా ఉపాధ్యాయులు ప్రమోషన్ల కోసం ఉద్యమం సాగించటం అన్నది పక్షపాతమగిన విషయంకాదు" అన్న వాక్యం కూడా అనేక అపోహలకు దారితీసింది ఒకరిద్దరు ఈవాక్యాన్ని పురస్కరించుకొని ఏమేమో వ్రాశారు. ప్రాంతీయ విభేదాలపై మొదటి నుంచీ ఆంధ్రజనత కత్తి కట్టినదన్న విషయం ఎల్లరకూ విదితమే ఉపాధ్యాయులు విడి విడిగా ఉద్యమం సాగించటం మంచిది కాదన్న ఉద్దేశంతోనే పైవాక్యం వ్రాయబడింది. ఏ ప్రాంతంవాడైనా ఉపాధ్యాయుడు ఉపాధ్యాయుడే ఉద్వృత్తిలో ఉన్న ఉపాధ్యాయులు నికృష్టస్థితిలో ఉన్న ఉపాధ్యాయుల గురించి శ్రద్ధవహించకపోతే, ఉపాధ్యాయుల ఉద్యమం బలపడటం అసంభవం. ఆంధ్ర, తెలంగాణా ఉపాధ్యాయులు కలిసి జాయంట్ కౌన్సిల్ ఏర్పాటు చేసుకొన్నారని, ఉభయ ప్రాంతాలవారు ఒండొరుల కోర్కెలను సమర్థించారని వార్తలు పడినమాట నిజమే (ఆంధ్రజనత సంపాదకుడు కూడా వాటిని ప్రచురించటం జరిగింది). ఇదిచాలా దూరదృష్టితో జరిగిన పని అనటం నిస్సందేహం. అయితే, "శ్రద్ధవహించటం" అంటే ఊరికే సద్భావంతో ప్రకటనలు చేయటంకాదు. నికృష్ట స్థితిలో ఉన్నవారి స్థితిగతులను వృద్ధి చేయటానికి తొలిప్రాధాన్యం ఇచ్చినప్పుడే, ఏ ఉద్యమమైనా బలసంపన్నం కావటం టీచర్లంతా ఏకమై తమ తమ కోర్కెలను సాధించటానికి సమైక్యంగా కృషి సల్పటం వాంఛనీయం కాదని ఎవరైనా అనగలరా? పైగా, జీతాలలో హెచ్చుతగ్గులు ఉండటం వల్లనే ఆంధ్ర అధికార్లు శుశ్రూషాచార్య చేష్టలకు ఒడిగడుతున్నారు. అసూయ, ఓర్వలేనితనం మానవ సహజమని నేను సమర్థించదలచుకోలేదు. కాని అసలు విషయం ఇది.

అయితే, ఉపాధ్యాయులు తమ కోర్కెలను సాధించటానికి చేపట్టిన పద్ధతులు మాత్రం తీవ్రంగా విమర్శించటం జరిగింది. ఉపాధ్యాయులు సమ్మెలు, విధుల్లో జీరేగావులు నిరశనవ్రతాలు ఇత్యాది ప్రత్యక్ష చర్యలకు పూనుకొనటం అనుచితమన్న అభిప్రాయంతో వారు ఏకీభవించకపోతే ఏకీభవించకపోవచ్చు కాని ఉపాధ్యాయ వృత్తికి, తక్కిన వనులకు వ్యత్యాసం ఉన్నది ఉపాధ్యాయుల బాధ్యత గురుతరమైనది. వారి వృత్తికి ఒక విశిష్టత, పవిత్రత ఉన్నది వారి వృత్తిధర్మానికి, విధి బాధ్యతలకు ఈ ప్రత్యక్ష చర్యలు పూర్తిగా విరుద్ధం.

o o o

"తమరంటె తక్కువజీతాలు తప్పుకొంటున్న ఆంధ్రప్రాంతం ఉపాధ్యాయుల స్థితిగతుల గురించి శ్రద్ధ వహించకుండా, తెలంగాణా ఉపాధ్యాయులు ప్రమోషన్ల కోసం ఉద్యమం సాగించటం అన్నది పక్షపాతమగిన విషయంకాదు" అన్న వాక్యం కూడా అనేక అపోహలకు దారితీసింది ఒకరిద్దరు ఈవాక్యాన్ని పురస్కరించుకొని ఏమేమో వ్రాశారు. ప్రాంతీయ విభేదాలపై మొదటి నుంచీ ఆంధ్రజనత కత్తి కట్టినదన్న విషయం ఎల్లరకూ విదితమే ఉపాధ్యాయులు విడి విడిగా ఉద్యమం సాగించటం మంచిది కాదన్న ఉద్దేశంతోనే పైవాక్యం వ్రాయబడింది. ఏ ప్రాంతంవాడైనా ఉపాధ్యాయుడు ఉపాధ్యాయుడే ఉద్వృత్తిలో ఉన్న ఉపాధ్యాయులు నికృష్టస్థితిలో ఉన్న ఉపాధ్యాయుల గురించి శ్రద్ధవహించకపోతే, ఉపాధ్యాయుల ఉద్యమం బలపడటం అసంభవం. ఆంధ్ర, తెలంగాణా ఉపాధ్యాయులు కలిసి జాయంట్ కౌన్సిల్ ఏర్పాటు చేసుకొన్నారని, ఉభయ ప్రాంతాలవారు ఒండొరుల కోర్కెలను సమర్థించారని వార్తలు పడినమాట నిజమే (ఆంధ్రజనత సంపాదకుడు కూడా వాటిని ప్రచురించటం జరిగింది). ఇదిచాలా దూరదృష్టితో జరిగిన పని అనటం నిస్సందేహం. అయితే, "శ్రద్ధవహించటం" అంటే ఊరికే సద్భావంతో ప్రకటనలు చేయటంకాదు. నికృష్ట స్థితిలో ఉన్నవారి స్థితిగతులను వృద్ధి చేయటానికి తొలిప్రాధాన్యం ఇచ్చినప్పుడే, ఏ ఉద్యమమైనా బలసంపన్నం కావటం టీచర్లంతా ఏకమై తమ తమ కోర్కెలను సాధించటానికి సమైక్యంగా కృషి సల్పటం వాంఛనీయం కాదని ఎవరైనా అనగలరా? పైగా, జీతాలలో హెచ్చుతగ్గులు ఉండటం వల్లనే ఆంధ్ర అధికార్లు శుశ్రూషాచార్య చేష్టలకు ఒడిగడుతున్నారు. అసూయ, ఓర్వలేనితనం మానవ సహజమని నేను సమర్థించదలచుకోలేదు. కాని అసలు విషయం ఇది.

దేవీకుళం నియోజక వర్గంలో కాంగ్రెస్ మంత్రుల ప్రచారం

కేరళ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి విమర్శ

మద్రాసు, మే 6

దేవికుళం నియోజకవర్గంలో ప్రచారానికి కమ్యూనిస్టు మంత్రులు వెళ్ళకూడదని నిర్ణయించుకొన్నప్పుడు కాంగ్రెస్ మంత్రులు అక్కడికి వెళ్ళటం సబబైన చర్య అనిపించుకోదని కేరళ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఎమ్. ఎన్. గోవిందన్ నాయర్ నేడు ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

ఈ విషయంపై ప్రధాని నెహ్రూకు, హోంమంత్రి పంతుకు, కాంగ్రెస్ అధ్యక్షుడు ఢేబర్‌కు, ఎన్నికల కమిషనర్ సుకుమార్ సేన్‌కు టెలిగ్రామ్‌లు పంపినానని కూడా ఆయన అన్నారు.

కాంగ్రెస్ వారి వైఖరి ఏవిధంగా ఉన్నప్పటికీ, కేరళ మంత్రులు మట్టుకు తమ నిర్ణయాన్ని మార్చుకోరని శ్రీ గోవిందన్ నాయర్ స్పష్టీకరించాడు.

దేవీకుళం నియోజకవర్గంలో ప్రస్తుతం పర్యటనసాగిస్తున్న మద్రాసు మంత్రుల విషయాన్ని ప్రస్తావించి కేరళ మంత్రి ఒకరు ఇటీవల మద్రాస్ రాష్ట్రంలోని పరిపాలనకుగూర్చి ప్రసక్తి తీసుకుగాగా దానికి అభ్యంతరం తెల్పిన మద్రాసుమంత్రులు తమ రాష్ట్రం విడిచి ఇక్కడికి ఎన్నికల ప్రచారానికి రావటం ఎంతవరకు సముచితం అని కూడా ఆయన ప్రశ్నించాడు.

కేరళలో ఇటీవల ప్రధానినెహ్రూ పర్యటనకుగూర్చి ప్రస్తావించి తత్ఫలితంగా రాష్ట్రంలో కమ్యూనిస్టుపార్టీ బలుకుబడి ఏవిధంగానూ తగ్గలేదని ఆయనఅన్నాడు.

దేవీకుళం ఉప ఎన్నికలో తనపార్టీ అభ్యర్థి గెలుపొందుతాడా అని ప్రశ్నించగా "ఎన్నికఫలితం ఎక్కువగా వర్షప్రభావంమీద, కాఫీ, తేయాకు పారిశ్రామికుల మీద, పాటిల్, కామరాజ్ నాడార్ గార్ల కృషి మీద ఆధారపడి ఉంటుందని" ఆయన అన్నాడు.

మేడ కిటికీ నుంచి దూకి ముద్దాయి పరారీ

దొంగ పాస్‌పోర్టుల కేసు

బొంబాయి, మే 6

దొంగ పాస్‌పోర్టుల నేరానికి సంబంధించినఒక కేసులోప్రధాన ముద్దాయి అయిన శాకూర్ దాస్ మల్‌హోత్ర అనే వ్యక్తి నేటి ఉదయం ఇక్కడ జి. టి హాస్పిటల్‌లో పోలీసు కస్టడీ నుంచి తప్పించుకొని పారిపోయాడు

ఫిబ్రవరి 28 వ తేదీనుంచి పోలీస్ కస్టడీలో ఉంటున్న మల్‌హోత్రా ఇటీవలనే ఒక వ్యాధికి సంబంధించిన చికిత్సకుగాను హాస్పిటల్‌కు తీసుకొనిరాబడినాడు. హాస్పిటల్ మొదటి అంతస్తులో ఒక కిటికీ నుంచి దూకి అతడు పారిపోయాడట.

ఈ కేసు సందర్భంగా బొంబాయి సి. ఐ. డి. శాఖలో ప్యాస్ పోర్టు శాఖకు సంబంధించిన 7 గురు పోలీసు ఆఫీసర్లను సస్పెండ్ చేయటంకూడా జరిగినది. మల్‌హోత్రాను పట్టుకోవటంకోసం పోలీసులు నగరంఅంతా గాలిస్తున్నారు.

మధ్యప్రదేశ్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలుపు

భోపాల్, మే 6

ఛిందవారా జిల్లాలోని పరాసియా నియోజక వర్గంనుంచి మధ్యప్రదేశ్ శాసనసభకు జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి కాశీప్రసాద్ కన్నయలాల్ తన సమీప ప్రత్యర్థి అయిన స్వతంత్ర అభ్యర్థిని ఓడించి 6 వేల మెజారిటీతో గెలుపొందినారు.

ఎన్నికల ట్రిబ్యునల్ ఇటీవల శ్రీ కాశీప్రసాద్ ఎన్నిక చెల్లనేరదని తీర్పు ఇవ్వటంతో ఈ ఉపఎన్నిక అవసరమైనది శ్రీ కాశీప్రసాద్ తిరిగి అదే నియోజకవర్గం నుంచి పోటీచేసి గెలుపొందినారు.

ఆఫీసు మార్పు

హైదరాబాద్, మే 6

హైదరాబాదు ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి శాఖ, తెలంగాణా జనరేషన్ సూపరింటెండింగ్ ఇంజనీయర్ కార్యాలయం హైదరాబాదు ఎం. ఎల్. ఏ క్వార్టర్సు సమీపంలో హైదరుగూడాలో నెం 3-5-872 రు గల బిల్డింగులో ఈ నెల 1 వ తేదీ నుంచి మార్చబడింది.

లండన్, మే 6

ప్రతి వ్యాపారానికి సంబంధించిన విషయాలపై బ్రిటన్, ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధులమధ్య సమావేశం ఇంకా కొనసాగుతున్నది. చర్చల వివరాలు తెలియవు.

శిఖరాగ్ర సమావేశ సన్నాహాలు

(1వ పేజీ తరువాయి)

తమ అభిప్రాయం వెల్లడించారట. రష్యన్ల సంకల్పం ఏమైనదీ జాగ్రత్తగా గ్రహించాలని వారు అభిప్రాయపడ్డారట. తమ వైఖరివల్ల రష్యన్లు శిఖరాగ్ర చర్చలను సాధ్యమయ్యేటట్లు చేస్తే, చర్చలకుపశ్చిమ రాజ్యాలు సంసిద్ధమేనని ప్రతినిధి అన్నారు.

ప్రాంక్-పశ్చిమ రాజ్యాల శిఖరాగ్ర సమావేశానికి జరుగుతున్న రాయబారాలు కొనసాగాలనీ, అవకాశాలను పెంపొందించాలనీ సమావేశంలో కెనడా విదేశాంగమంత్రి శ్రీ సిడ్నీ స్మిత్ అన్నట్లు కెనడా ప్రతినిధివర్గ ద్వారా తెలుస్తున్నది.

పశ్చిమ అగ్రరాజ్యాల ప్రతినిధుల చర్చలు

కోపెన్‌హాగన్, మే 6

రష్యా నిన్న పశ్చిమరాజ్యాలవారికి అందజేసిన కొత్త సూచనలను దృష్టిలో పెట్టుకొని, శిఖరాగ్ర సమావేశ సన్నాహాలను ఎలా కొనసాగించాలన్న విషయమై, పశ్చిమ అగ్రరాజ్యాలైన అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ ప్రతినిధులు నేటిరాత్రి ఇక్కడ చర్చలు జరుపుతారు.

మాస్కోలోనిఅమెరికా రాయబారి శ్రీ లెవెలిన్ థాంప్సన్ సమాలోచనలలో పాల్గొంటారు.

నిన్న సోవియట్ విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రీగ్రోమికోతో శ్రీ లెవెలిన్ జరిపే సంభాషణలను గురించి తెలుసుకొనటానికి శ్రీ డల్లెస్ శ్రీ లెవెలిన్‌న కోపెన్‌హాగన్‌కు పిలిపించారు.

నాటో మిత్రరాజ్యాల ప్రతినిధులు శిఖరాగ్ర సమావేశం విషయమై వెల్లడించిన అభిప్రాయాలను పశ్చిమ అగ్రరాజ్యాలవారు దృష్టిలో పెట్టుకొంటారు.

విశ్వకవి రచనలు

(1వ పేజీ తరువాయి)

మాలు, టాగూరు రచనలలో కొన్నింటిని 12 సంపుటాలుగా ప్రచురించి చౌధరికు అమ్మకానికి విడుదలచేసే ప్రయత్నంలో విశ్వ భారతితో కూడా సాహిత్య అకాడమీ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకున్నదని ఆయన తెలిపారు.

సౌందర్యాన్ని పెంపొందింపచేయు ఇంపైన చీరలు ఫ్యాషన్స్

పార్క్ లేన్ (ఫోన్:6258) సికింద్రాబాద్

Fashions

PHONE: 6258

PARK LANE, SEC'BAD

నేడే చూడండి! నేడే చూడండి!!

ఇదివరకటి అద్భుతమైన చిత్రాలన్నింటిని తలదన్నుతున్న చిత్రం...

డాన్సీ ఫిల్మ్స్‌వారి

చందన్

(పంచరంగులలో ఒక నృత్యఘట్టాన్ని చూడండి)

నటీనటులు: నూతన్, కిషోర్ కుమార్, మాలాసిన్హా, శ్యామా, కమలాలక్ష్మణ్, ప్రాణ్, కరన్‌దివాన్, కె. ఎన్. సింగ్, డేవిడ్, రణధీర్, అచల సచ్‌దేవ్, జానీవాకర్

దర్శకత్వం: ఎమ్.వి. రామన్ నిర్మాత, ఫొటోగ్రఫీ: ఫాలీమిస్త్రీ

సంగీతం: మదన్ మోహన్ పాటలు, మాటలు: రాజేంద్రకృష్ణ

ప్యాలెస్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 3, 6, 9-30 నేడు 2 ఆటలు: 6, 9-30

ప్యాలెస్‌లో మాత్రం మొదటి 2 తరగతులకు పగలు 9 నుంచి 12 వరకు తిరిగి 5 నుంచి 6 వరకు ఎడ్వాన్సు బుకింగు గలదు.

త్వరలో: చంద్రకాంత్-రాయచూర్ మోహన్-పరంగాబాద్ రాజ్‌మహల్-జాల్నా

(Trupix) —హిందుస్తాన్ పిక్చర్స్ ప్రయివేట్ లిమిటెడ్ రిలీజ్—

శుక్రవారం 9-5-58న బ్రహ్మాండమైన విడుదల

రవి కళ చిత్ర సమర్పించు

రామ హనుమాన్ యుద్ధం (హిందీ)



నటీనటులు: నిరూపరాయ్, మహిపాల్ దేశాయి, ప్రేమ్‌అదీబ్, దుర్గాఖోటే, షీలావాజ్, ఖుజ్‌బల్

దర్శకత్వం, సంగీతం: ఎస్. ఎన్ త్రిపాఠి

రాయల్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్

(Trupix) — శ్రీ లక్ష్మి ఫిల్మ్స్ రిలీజ్ —

ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీ పి. భగవంత రావుగారిచే 5-5-58న ప్రారంభించబడినది

కర్నూల్ కన్ఫెక్షనర్స్

మొజంజాహి మార్కెట్, హైదరాబాద్

తాజా నెయ్యితో తయారుచేయబడిన నాణ్యమైన మిఠాయికి కర్నూలు కన్ఫెక్షనర్స్ చిరకాలం నుంచి ఖ్యాతి గాంచినది. మిఠాయిలో మీ అవసరాలన్నిటికీ మా వద్దకు విచ్చేయండి

ప్రొప్రయిటర్: జాన్‌మియా

(Jamsheed)

వినోదాన్నిచ్చే అద్భుతమైన చిత్రం

తెమిని వారి

రాజ తిలక్

(హిందీ)

ప్రభాత్ హైదరాబాద్ మినర్వా సికింద్రాబాద్

నేడు 2 ఆటలు: 6-15, 9 30

తిరందాజ్ గుల్బర్గా రాజ్ మహల్ జాల్నా

(Bahar)

'ప్రాగాటూల్స్' కార్మికులకు అదనపు కరువు భత్యం

సమ్మె నోటీసు ఉపసంహరణ

హైదరాబాద్, మే 6

కరువు భత్యం కింద కార్మికులకు మరో ఆరు రూపాయలన చెల్లించటానికి యజమానులు అంగీకరించినందున ప్రాగాటూల్స్ కార్మిక యూనియన్ ఏప్రిల్ 12 వ తేదీన జారీచేసిన సమ్మె నోటీసును ఉపసంహరించు కొన్నట్లు హైదరాబాద్ మజ్దూర్ సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. పి గిరి ప్రకటించారు.

నెల జీతం 250 రూపాయలు మించని వారందరికీ ఈ అదనపు కరువు భత్యం ఏర్పాటు వర్తించ గలదు దీనిని 1958 జనవరి నుంచి చెల్లించేటట్లుగా ఫ్యాక్టరీ డైరెక్టర్ల బోర్డుకు సిఫార్సు చెయ్యటానికి యజమానులు అంగీకరించినట్లు కూడ శ్రీ గిరిగారు ప్రకటించారు. అంతిమ నిర్ణయం మూడువారాల్లో ప్రకటితం కాగలదు

యజమానులు, కార్మిక ప్రతినిధులు, లేబర్ కమిషనర్ కలిసి జరిపిన సంధానఫలితంగా కార్మిక యూనియన్ నేడు తన సమ్మె నోటీసును ఉపసంహరించుకోవటం జరిగినది.

కంట్రాక్టు పద్ధతికి స్వస్తి

చెట్లు కొట్టించటానికి ఆటవికశాఖ కొత్త పథకం

హైదరాబాదు, మే 6

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆటవికశాఖవారు ఇకమీదట నాణ్యమైన కలపను భారతప్రభుత్వ సివిల్ సప్లయిశాఖకు, హిందూస్థాన్ విమాన కంపెనీకి, కోల్ ఫ్యాక్టరీకి పబ్లిక్ వర్క్సుడిపార్టుమెంటుకు (రైల్వేలు) సరఫరాచేస్తారు. ఆదిలాబాద్, మంచేరియల్ ప్రాంతాలలోని అడవులలో ఫారెస్టు డిపార్టుమెంటువారే స్వయంగా చెట్లుకొట్టించే పథకం గతమాసంనుంచి అమలుచేయబడుతున్నది.

ఈ పథకాన్ని అమలు చేయడానికి ప్రభుత్వానికి సాలుకు రూ. 4,50,000 ఖర్చవుతున్నది. 2లక్షల ఘన అడుగుల ప్రాంతంనుంచి ప్రభుత్వానికి ప్రతిపదూ 20 లక్షల రూపాయలు ఆదాయం లభిస్తుంది.

వచ్చే సంవత్సరం ఈ పథకం ఇతర ప్రాంతాలకు వర్తింపజేయబడుతుంది. ఖర్చు రూ. 15 లక్షలకు పెరుగుతుంది

ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడంతో కంట్రాక్టర్లు చెట్లు కొట్టించే పద్ధతి అంతమవుతుంది. కంట్రాక్టర్లు చెట్లుకొట్టించి విపరీతమైన ధరలకు కలప అమ్ముకుంటూ ఉండేవారు.

మంత్రులపర్యటనలు

హైదరాబాద్, మే 6

ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు ఈనెల 9 వ తేదీ సాయంత్రం 7-50 గంటలకు రైలులోకర్నూలుకు బయలుదేరి, అక్కడి నుంచి నంద్యాలలోని సుంకేశుల, దీవెనదిన్నె, తెలుగల్లులను దర్శిస్తారు. ఈనెల 8వ తేదీ ఉదయం 7-14 గంటలకు హైదరాబాద్ వస్తారు

మంత్రిగారు హైదరాబాదుకు వచ్చిన వెంటనే 8-45 గంటలకు రైలులో ఢిల్లీకి బయలుదేరుతారు, తిరిగి ఈనెల 16 తేదీ ఉదయం 6 గంటలకు హైదరాబాదు వస్తారు.

o o o

ప్లానింగ్ సమాచార శాఖల మంత్రి శ్రీ వి. బి. రాజు ఢిల్లీనుంచి ఈనెల 7 వ తేదీ మధ్యాహ్నం 1 న్నర గంటలకు హైదరాబాదు వాపసు వస్తారు.

ట్రేడ్ యూనియన్ రిజిష్టరు

హైదరాబాదు, మే 6

ఇండియన్ ట్రేడ్ యూనియన్ 1926 సం॥ చట్టం ప్రకారం నిరిపూర్ కాగజ్‌నగర్ సిర్‌సిల్కు ఫ్యాక్టరీ కార్మికుల యూనియన్ రిజిస్టరు చేయబడింది దీనికి అధ్యక్షుడు శ్రీ మక్దుం మోయుద్దీన్. కార్యదర్శి శ్రీ పి. గోపీనాథ్.

Printed and Published by Srimati Seeta Yudhvir at Vir Milap Press, Mukarramjahi Road, Hyderabad. Editor K. S. Subrahmanyam